# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




వినయంలేని విద్య
సుగుణంలేని రూపం
ఉపయోగం కాని ధనం
శౌర్యంలేని ఆయుధం
ఆకలిలేని భోజనం
పరోపకారం చేయని జీవితం వ్యర్థం


తెలంగాణ ఎడిటర్ విప్పల చంద్రశేఖర్ | శుక్రవారం | 10.01.2025 | పేజీలు : 08 | నమూన సంచిక | వెల : అమూల్యం


# అమల్లోకి వచ్చిన 'భూభారతి' చట్టం



- బిల్లుకు ఆమోద ముద్ర వేసిన గవర్నర్
- సత్వరం చట్టం అమలకు చర్యలు తీసుకుంటాం
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

హైదరాబాద్,ప్రజాభూమి

'భూ భారతి-2024' చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో ఇది చట్టరూపం దాల్చింది. గవర్నర్ ఆమోదం తెలపటంతో వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ఆమోదించిన భూ భారతి చట్టం బిల్లు కాపీని సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి పొంగులేటికి అందజేశారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. చరిత్రాత్మక భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదించడంతో వీలైనంత త్వరగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ చట్టాన్ని రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో మిగతా 2లో...

# తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు ముర్ము, మోడీల సంతాపం
- తొక్కిసలాట ఘటనపై మంత్రుల విచారం
- ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శలు
- మృతుల కుటుంబాలకు 25 లక్షల చొప్పన పరిహారం
- అధికారుల తీరుపై మండిపడ్డ సీఎం చంద్రబాబు
- కొత్త ప్రదేశం ఎంపిక చేస్తే జాగ్రత్తలు తీసుకోరా
- అంబులెన్స్ ఆలస్యంపైనా అధికారులపై అసహనం
- బాధ్యతలు తీసుకున్నప్పుడు సక్రమంగా నెరవేర్చరా
- బైరాగిగడ్డ ఘటనా స్థలిని పరిశీలించిన చంద్రబాబు
- అధికారుల అలసత్వంపై తీవ్ర ఆగ్రహం

2లో





# ఎన్నారైల కోసం ప్రత్యేక టూరిస్ట్ రైలు

- భవిష్యత్ యుద్ధంలో కాదు బుద్ధుడిలో ఉంది
- ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ



భువనేశ్వర్,ప్రజాభూమి

విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్‌ఆర్‌ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని 2లో..

# ఫార్ములా కేసులో ముగిసిన కేటీఆర్ విచారణ

- ఆరున్నర గంటలపాటు విచారించిన అధికారులు
- నిధుల మళ్లింపుపై ముగ్గురు అధికారుల ఆరా
- విచారణ సమయంలో హాజరైన అడ్వకేట్ రామచంద్రరావు
- రేవంత్ రాసిచ్చిన ప్రశ్నలనే ఏసీబీ అడిగిందన్న కెటిఆర్

హైదరాబాద్,ప్రజాభూమి

ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కాగా..దాదాపు ఆరున్నర గంటలపాటు ఎసిబి అధికారులు చేసిన విచారణ ముగింసింది. ఫార్ములా కేసులో నిధుల మళ్లింపుపై కేటీఆర్‌ను విచారించేం దుకు ఏసీబీ అధికారులు ఆయనను నడిపించి విచారణ కోసం తీసుకొచ్చారు. ఈ కేసు దర్యాప్తు అధికారి డీఎస్పీ మజీద్ ఖాన్.. కేటీఆర్‌ను విచారించారు. ఈ విచారణను జాయింట్ డైరెక్టర్ రితిరాజ్ పర్యవేక్షించారు. విచారణను వేరే గది నుంచి చూసేందుకు కేటీఆర్ న్యాయవాది మిగతా 2లో..



## సుప్రీంలో కేటీఆర్‌కు చుక్కెదురు

- క్వాష్ పిటిషన్ అత్యవసర విచారణకు నో
- 15న విచారిస్తామన్న చీఫ్ జస్టిస్ ఖన్నా

న్యూఢిల్లీ,ప్రజాభూమి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించలేదు. ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను శుక్రవారం విచారణకు తీసుకునేందుకు చీఫ్ జస్టిస్ నిరాకరించారు. ఈనెల 15న సుప్రీంలో కేటీఆర్ మిగతా 2లో...



# జీహెచ్ఎంసీ వద్ద కంట్రాక్టర్ల మెరుపు ధర్నా

- బకాయిల చెల్లింపు కోసం డిమాండ్
- పెట్రోల్ పోసుకుని కొందురు ఆత్మహత్యాయత్నం
- కంట్రాక్టర్లతో చర్చించిన కమిషనర్ ఇలంబర్తి

హైదరాబాద్,ప్రజాభూమి

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బల్దియా కాంట్రాక్టర్లు మెరుపు ధర్నాకు దిగారు. గురువారం ఉదయం కాంట్రాక్టర్లంతా ధర్నాకు దిగారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలంటూ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే తమకు రావాల్సిన మిగతా 2లో..




# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

- ముగ్గురు నక్సల్స్ హతం

2లో



# ఇస్రో స్పేడెక్స్ మిషన్‌లో మళ్లీ వాయిదా

న్యూఢిల్లీ,ప్రజాభూమి

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో వ్యోమనౌకల అనుసంధాన ప్రక్రియ మళ్లీ వాయిదాపడింది. ఇస్రో ఇటీవల రీషెడ్యూల్ చేసిన ప్రణాళిక ప్రకారం.. ఈ ప్రక్రియ ఇవాళ ఉదయం 8 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే ఉపగ్రహాల మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో అనుసంధాన మిగతా 2లో...



# ఫార్ములా కేసులో ముగిసిన కేటీఆర్ విచారణ

మొదటిపేజీ తరువాయి

రామచంద్రరావును అనుమతించారు. ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరుకావాలని ఏసీబీ అధికారులు సూచించారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో పెద్ద మొత్తంలో నిధుల చెలామణీ, అన్యాయంగా ఆర్థిక లావాదేవీలు జరగడం వివాదంగా మారింది. ఈ వివాదంలో కేటీఆర్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో విచారణకు ఎప్పుడు పిలిచినా కూడా రావాలని ఏసీబీ తెలుపగా, కేటీఆర్ వస్తానని చెప్పారు. కేటీఆర్‌కు ఈ కేసులో అనేక ఆరోపణలు వచ్చాయి, అవి నిరూపించ డానికి ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. గత కొన్ని రోజులుగా ఈ కేసు చుట్టూ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కేటీఆర్‌ను ముగ్గురు ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. అరవింద్ కుమార్, దానకిషోర్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఈ విచారణ జరగింది. ఫార్ములా ఈ కార్ రేసింగ్ ప్రాజెక్టులో నియమాలను ఉల్లంఘించి రూ.55 కోట్లు ఎఫ్ఈవోకు బదిలీ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశంపై ఏసీబీ కేటీఆర్‌ను విచారించింది. అయితే కేటీఆర్ విచారణ సందర్భంగా న్యాయవాదికి అనుమతి ఇవ్వాలని హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది. ఈ ఆదేశం ప్రకారం కేటీఆర్ విచారణను అనుసరించి, న్యాయవాది లైబ్రరీలో కూర్చోవడం ద్వారా ఏసీబీ చర్యలు తీసుకుంది. కేటీఆర్-న్యాయవాది సంభాషణలకు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ విచారణ తర్వాత కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసేందుకు ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఆఫీస్‌లో విచారించారు. ఆయనను ప్రధాన నిందితుడిగా పేర్కొనడం, స్టేట్‌మెంట్ రికార్డు చేయడం తదితర చర్యలు తీసుకున్నాయి. దీంతో ఈ కేసు విషయంలో తర్వాత ఎలాంటి పరిణామాలు ఉంటాయేనని రాజకీయ వర్గాలతోపాటు అనేక మంది ఆసక్తితో ఉన్నారు. ఏసీబీ విచారణ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'పూర్తి స్థాయిలో ఏసీబీ విచారణకు సహకరించా. నాకున్న అవగాహన మేరకు ఏసీబీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పా. విచారణకు ఎప్పుడు పిలిచినా, ఎన్ని సార్లు పిలిచినా వచ్చి సహకరిస్తానని చెప్పా. మళ్లీ ఎప్పుడు పిలుస్తారో తెలియదు. ఇది ఒక చెత్త కేసు. రాజకీయ ఒత్తిడితో మీరు ఏం చేస్తున్నారో కూడా మీకే తెలియడంలేదు, పూర్తిగా అసంబద్ధమైన కేసు అని అధికారులకు చెప్పాను. నాలుగైదు ప్రశ్నలనే 40 రకాలుగా అడిగారు.. కొత్తగా అడిగిందేమీ లేదు. పైసలు పంపాను అని నేనే చెబుతున్నాను.. డబ్బులు వచ్చాయని వాళ్ళు చెబుతున్నారు. ఇందులో అవినీతి ఎక్కడ జరిగిందని అడిగా' అని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్ మీడియాతో మాట్లాడుతుండగా డీసీపీ విజయ్ కుమార్ అభ్యంతరం తెలిపారు. మీడియాతో మాట్లాడితే భయమెందుకని కేటీఆర్.. డీసీపీని ప్రశ్నించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతుందని, ఇక్కడ మీడియా సమావేశం పెట్టవద్దని సూచించారు. పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టుకోవాలన్నారు. మీడియా ప్రతినిధులను పోలీసులు తోసేయడంతో... కేటీఆర్ అక్కడి నుంచి వెళ్లిపోయారు.అయితే పలు రకాల ప్రశ్నలనే 40 విధాలుగా అడిగారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు తాను చెప్పాల్సినది చెప్పినట్లు కేటీఆర్ తెలిపారు. అంతేకాదు ఈ కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, రేవంత్ చెప్పిన ప్రశ్నలనే అధికారులు అడిగారని కేటీఆర్ అన్నారు. మరోవైపు కేటీఆర్ విచారణ నేపథ్యంలో అరెస్ట్ అవుతారా అని బీఆర్ఎస్ వర్గాలు భయాందోళన చెందాయి.

## సుప్రీంలో కేటీఆర్‌కు చుక్కెదురు

క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగనుంది. 15వ తేదీన విచారణకు లిస్ట్ చేసినందున అదే రోజు విచారిస్తామని సీజే స్పష్టం చేశారు. అప్పటి దాకా కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను విచారించాల్సిన అవ సరం లేదని అభిప్రాయపడ్డారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు... కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన విషయం తెలిసిందే. అలాగే మధ్యంతర ఉత్తర్వులను కూడా హైకోర్టు కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో కేటీఆర్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అత్యవసరంగా విచారణకు తీసుకోవాలని కేటీఆర్ తరపు న్యాయవాదులు కోరినప్పటికీ సుప్రీం కోర్టు సీజేఐ నిరాకరించారు. హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన వెంటనే సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే దాన్ని అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదంటూ 15 విచారణ జరుపుతామంటూ ఆరోజు లిస్ట్ చేశారు. అయితే కేటీఆర్ తరపు న్యాయవాదులు సీజేఐ ధర్మాస నం ముందు హాజరై.. ఇది చాలా సున్నితమైన అంశమని.. కేటీఆర్ అరెస్ట్ అయ్యే అవకాశం ఉన్నందున్న ఈరోజు లేదా రేపు విచారణ జరపాలని కేటీఆర్ న్యాయవాదు కోరారు. అయితే ఇది అంత అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడుతూ ఈనెల 15న విచారణకు లిస్ట్ చేసినందున ఇక ఆరోజే విచారస్తామని సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.

# జీహెచ్‌ఎంసీ వద్ద కంట్రాక్టర్ల మెరుపు ధర్నా

మొదటిపేజీ తరువాయి

బకాయలు రూ. 1100 కోట్లు చెల్లించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో ఓ కాంట్రాక్టర్.. ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పూనుకొన్నాడు. అక్కడే ఉన్న సహచర కాంట్రాక్టర్లు.. అతడి ప్రయత్నాన్ని అడ్డుకొన్నారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీహెచ్‌ఎంసీ బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల బాధతో కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ కాంట్రాక్టర్లు ఆందోళనకు దిగారు. కార్యాలయం ప్రధాన ద్వారం ముందు బైఠాయించిన కాంట్రాక్టర్లు.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏడాదిగా బిల్లులు చెల్లించడం లేదని కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. ఇంతలోనే ఉన్నట్టుండి ఇద్దరు కాంట్రాక్టర్లు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. తోటి కాంట్రాక్టర్లు వారిని అడ్డుకుని పెట్రోల్ బాటిళ్లను లాగేసుకున్నారు. అప్రమత్తమైన జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లను చర్చలకు పిలిచారు. పెండింగ్ బిల్లులపై కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లతో చర్చలు జరిపారు. పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన కాంట్రాక్టర్లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వారిద్దరి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంట్రాక్టర్ల ఆందోళనల నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్,ప్రజాభూమి

ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సుక్మా జిల్లాలో బీజాపూర్ సరిహద్దు వద్ద భద్రతా బలగాలు, నక్సలైట్ల కు మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. భద్రతా సిబ్బంది గురువారం ఉదయం సుక్మా-బీజాపూర్ సరిహద్దులోని అటవీప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. కాగా, మూడు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడిన విషయం తెలిసిందే. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. ఈ దుశ్చర్యలో 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి.

# ఇస్రో స్పేడెక్స్ మిషన్‌లో మళ్లీ వాయిదా

మొదటిపేజీ తరువాయి

ప్రక్రియను మరోసారి వాయిదా వేసినట్లు ఇస్రో ప్రకటించింది. ఇస్రో రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 500 నుంచి 225 మీటర్లకు తగ్గించేందుకు ఓ ప్రయోగం నిర్వహించింది. అయినా రెండు శాటిలైట్స్ మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో మరోసారి స్పేడెక్స్ డాకింగ్‌ను వాయిదా వేసింది. ఈ విషయాన్ని ఇస్రో తన సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ ఎక్స్ ద్వారా వెల్లడించింది. ప్రస్తుతం రెండు ఉపగ్రహాలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. అయితే ఈ డాకింగ్?ప్రక్రియ రీషెడ్యూల్ తేదీని మాత్రం ప్రకటించలేదు. మొదట స్పేడెక్స్ మిషన్‌లో డాకింగ్ ప్రక్రియను జనవరి 7న నిర్వహించేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే మిషన్‌లో కొన్ని సాంకేతిక అవరోధాలు తలెత్తడంతో జనవరి 9వ తేదీకి రీషెడ్యూల్ చేసింది. ఇవాళ కూడా డాకింగ్ సాధ్యపడకపోవడంతో మరోసారి రీషెడ్యూల్ చేయాల్సి వచ్చింది. కాగా ఇస్రో 2024 డిసెంబర్ 30న రాత్రి 10:00:15 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) ప్రయోగాన్ని చేపట్టింది.

# అమల్లోకి వచ్చిన 'భూభారతి' చట్టం

మొదటిపేజీ తరువాయి

పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం డిసెంబర్ 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. ఈరోజు భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది. ఆర్వోఆర్ - 2020 వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కొందరికి సేవ చేయడానికి మాత్రమే పరిమితమైన రెవెన్యూ సేవలను అందరికీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగా... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి భూభారతి పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. ర్వోఆర్-2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ.. ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమల్లోకి రానుంది. గత ఏడాది డిసెంబర్ 18న భూభారతి చట్టం బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. అదే నెల 20, 21 తేదీల్లో శాసనసభ, మండలి ఆమోదం తెలిపింది. ఆపై గర్నవర్‌కు ఈ బిల్లును పంపగా.. ఈరోజు భూభారతికి ఆమోదం తెలిపారు గవర్నర్. భూభారతితో రైతులకు ప్రయోజనం చూకూరుతుందని ఇది వరకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు విస్తరించడానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గ్రామాలలో రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని, ఇప్పటికే కసరత్తు కొలిక్కి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆలోచనల కు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని.. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ప్రత్యేక వెబ్‌సైట్‌ను మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన 95శాతం పూర్తయిందని మంత్రి తెలిపారు. జీహెచ్‌ఎంసీలో 88శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి అయ్యిందని వివరించారు.

# తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

తిరుపతి,ప్రజాభూమి



తిరుపతి తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైకుంఠ ఏకాదశికి ముందు ఇలాంటి ఘటన దురదృష్టకరమని మంత్రులు అన్నారు. తిరుపతి తొక్కిసలాటలో మృతిచెందిన వారికి ఏపీ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తామని మంత్రి వెల్లడించారు. తిరుపతి ఘటనలో మృతి చెందిన వారి కుటుంబసభ్యులను రుయా ఆస్పత్రి వద్ద రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, పార్థసారథి, ఆనం రామనాయణ రెడ్డి పరామర్శించారు. అనంతరం స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రులు పరామర్శించారు. ఆపై మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. బాధితులకు ప్రభుత్వం అండంగా ఉంటుందని మంత్రులు భరోసా ఇచ్చారు. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు మంత్రి అనగాని తెలిపారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. తిరుపతి ఘటనలో కుట్ర కోణం ఉందా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నామని అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అలాగే బాధ్యతారాహిత్యంగా పనిచేసిన వారిపై చర్యలు తప్పవని హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అయిన అనంతరం సొంతూర్లకు పంపుతామని, అలాగే గాయపడిన వారికి మెరుగైన చికిత్సకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. కాగా.. వైకుంఠ ఏకాదశి సందర్భంగా సాధారణ భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు ఏర్పాటు చేసిన టోకెన్ కేంద్రాల వద్ద తొక్కిసలాట తీవ్ర విషాదాన్ని నింపింది. తొక్కిసలాటలో ఊపిరాడక అనేక మంది అల్లాడిపోయారు. ఈ ఘటనలో ఆరుగురు మృత్యువాత పడగా.. చాలా మంది గాయపడ్డారు. క్షతగాత్రులు ప్రస్తుతం రుయా, స్విమ్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మరోవైపు మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అవడంతో.. వారి వారి స్వగ్రామాలకు ప్రత్యేక అంబులెన్స్‌లో పోలీసులు తరలించారు. అలాగే తొక్కిసలాటపై తిరుపతి పోలీసులకు తహసీల్దార్ ఫిర్యాదు చేశారు. బైరాగిపట్టెడి రామానాయుడు స్కూల్ దగ్గర జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కోరారు.

### తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

బుధవారం తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఘటన పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు తన హృదయపూర్వక సానుభూతిని తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో చాలా మంది మరణించారని తెలిసి బాధపడ్డాను. మృతుల కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని రాష్ట్రపతి ముర్ము ఎక్స్ పై ఒక పోస్ట్‌లో తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుపతి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం పట్ల సంతాపం తెలిపారు. ఈ మేరకు ఎక్స్ పై ఒక పోస్ట్‌లో ప్రధానమంత్రి కార్యాలయం ఇలా పేర్కొంది. 'ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరిగిన తొక్కిసలాట బాధాకరం. తమ సన్నిహితులను మరియు ప్రియమైన వారిని కోల్పోయిన వారి పట్ల నా సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని నేను ప్రార్థిస్తున్నాను. బాధితులకు ఏపీ ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తోంది.' అని పేర్కొన్నారు. తిరుమల కొండలపై వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం టిక్కెట్ల కోసం బుధవారం రాత్రి వందలాది మంది భక్తులు పోటీ పడుతుండగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించగా, డజన్ల కొద్దీ మంది గాయపడ్డారు.

### తిరుపతి ఘటనపై చంద్రబాబు సీరియస్

తిరుపతి తొక్కిసలాట ఘటన నేపథ్యంలో అధికారులపై సీఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన వారిని వదిలే సమస్యే లేదని హెచ్చరించారు. టీటీడీ అధికారులపైనా సీఎం సీరియస్ అయ్యారు. ఇంత జరుగుతున్నా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కొత్త ప్రదేశంలో పంపిణీకి సిద్ధమైనప్పుడు అధికారులు ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. పలువురు అధికారులు సీఎంకి సమాధానం చెప్పారు. డీఎస్పీ వల్లే ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. భక్తులు మొదట ప్రశాంతంగానే ఉన్నారని.. ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోకుండా డీఎస్పీ గేటు తెరవడంతో ఈ ఘటన చోటుచేసుకుందని అధికారులు సమాధానమిచ్చారు. అనంతరం సీఎం బాధితులను కలిసేందుకు ఆస్పత్రికి వెళ్లారు. వాళ్ళు ఎవరో పెట్టారని మీరు కూడా అదే ఫార్ములాను పాటించడమేంటని సీఎం ఫైర్ అయ్యారు. 'ఘటన జరకముందు చేస్తే అడ్మినిస్ట్రేషన్ జరిగాక చేస్తే గుడ్ అడ్మినిస్ట్రేషన్ ఎలా అవుతుంది? టెక్నాలజీని వాడుకుని టికెట్లు ఇవ్వడం తెలియదా? జేఈవోగా మీరు చేయాల్సిన బాధ్యత గుర్తులేదా? భక్తుల రద్దీనీ దృష్టిలో పెట్టుకుని టికెట్లు ఇవ్వాలని తెలియదా? భక్తుల నుంచి ఫిర్యాదు వస్తే మీరేం చేశారు? ఘటన తరువాత మీరు చేసింది ఏంటి? కనీసం వాట్సాప్ గ్రూప్ ద్వారా మీ సిబ్బంది అదేశాలు ఇవ్వలేరా?' అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. తిరుపతిలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాలను ఏపీ సీఎం చంద్రబాబు పరిశీలించారు. విజయవాడ నుంచి బయల్దేరి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి తిరుపతి వచ్చారు. నగరంలోని బైరాగిపట్టెడ వద్ద ఘటనాస్థలాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఘటనకు గల కారణాలు, ప్రభుత్వం తరఫున బాధితులకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తితిదే ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. 'భక్తుల రద్దీ పెరుగుతుంటే తితిదే అధికారులు ఏం చేస్తున్నారు? ప్రతి ఒక్కరికీ చెబుతున్నా.. బాధ్యత తీసుకున్నప్పుడు దాన్ని నెరవేర్చాలి. తమాషా అనుకోవద్దు' అని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం అంబులెన్స్‌ల లభ్యత గురించి సీఎం ఆరా తీశారు. బైరాగిపట్టెడలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన.. కలెక్టర్, ఎస్పీపై, అలాగే టీటీడీ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు కేటాయించిన పోలీసు అధికారికి ఎలాంటి జాగ్రత్తలు చెప్పారని అడిగారు. ఇది క్షమించాల్సిన తప్పు కాదన్నారు. టికెట్లు పంపిణీ కేంద్రంలో తొక్కిసలాటల నియంత్రణకు ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకున్నారని అధికారులను ప్రశ్నించారు. ఇంతమంది అధికార యంత్రాంగం ఉండి టికెట్ల పంపిణీ ఎందుకు సవ్యంగా చేయలేకపోయారు?.. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో ఎన్ని టికెట్లు జారీ చేశారు... ఘటనా స్థలానికి అంబులెన్స్ ఎన్ని గంటలకు వచ్చిందంటూ వరుసగా సీఎం ప్రశ్నలు సంధించారు. భక్తుల రద్దీ పెరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని.. పద్ధతి ప్రకారం పనిచేయడం నేర్చుకోవాలని హెచ్చరించారు. బాధ్యత తీసుకున్నవారు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. పరిమితికి మించి భక్తులను లోపలికి ఎందుకు పంపించారని అడిగారు. భక్తులను బయటకు వదిలేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి కదా అంటూ చంద్రబాబు ఫైర్ అయ్యారు. ఈ కేంద్రం వద్ద ఎందుకు ఫెయిల్యూర్ అయ్యారు. భక్తులను ఉంచేందుకు కొత్త ప్లేస్ ఎంపిక చేసుకున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలి కదా. ఇక్కడ నియమించిన పోలీస్ ఆఫీసర్‌కు జాగ్రత్తలు చెప్పారా. ఆ గేటు తీస్తే తొక్కిసలాట జరుగుతుందని ఎందుకు ఊహించలేదు' అంటూ కలెక్టర్‌పై చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు వెంట మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, నిమ్మల రామానాయుడు తదితరులు ఉన్నారు.

# ఎన్నారైల కోసం ప్రత్యేక టూరిస్ట్ రైలు

మొదటిపేజీ తరువాయి

నిజా ముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలు దేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ చేశారు. ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. విదేశాంగ శాఖ ప్రకారం.. రైలు టూరుకు చెందిన అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆయా దేశాల నుంచి ఇండియాకు వచ్చే ప్రవాసీల రిటర్న్ విమాన ఖర్చులో 90 శాతం కూడా ప్రభుత్వమే పెట్టుకోనున్నది. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హోటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.

# గర్ల్‌ఫ్రెండ్ కోసం గ్యాంగ్‌స్టర్ 12 కార్లతో స్టంట్

## - వైరల్ అవుతున్న వీడియో

కాన్పూర్,ప్రజాభూమి

గర్ల్‌ఫ్రెండ్ బర్త్‌డే సందర్భంగా.. యూపీలోని గ్యాంగ్‌స్టర్ అజయ్ థాకూర్.. బ్లాక్ కార్లతో స్టంట్ చేశాడు. 12 నలుపు రంగు కార్లతో అతను తన గర్ల్‌ఫ్రెండ్ బర్త్‌డేను సెలబ్రేట్ చేసుకున్నాడు. ఆ కార్లకు బ్లాక్ ఫిల్మ్ వేసి, నెంబర్ ప్లేట్లు లేకుండా.. కాన్పూర్ సిటీలో హంగామా చేశాడు. అంతేకాదు సిటీలోని డీసీపీ ఆఫీసు వద్ద గట్టిగా హారన్లు కూడా మోగించాడు. గ్యాంగ్‌స్టర్ అజయ్ థాకూర్‌పై 30 క్రిమినల్ కేసులు ఉన్నాయి. నల్లరంగు కార్ల వీడియో వైరల్ కావడంతో అతన్ని అరెస్టు చేశారు. ఆదివారం రోజు తన గర్ల్‌ఫ్రెండ్‌ను కారులో ఎక్కించుకుని.. కాన్వాయ్‌ను తీసుకెళ్లాడు. ఆ కాన్వాయ్ కార్లను నిర్లక్ష్యంగా నడిపించారు. వాటితో స్టంట్స్ కూడా చేశారు. ఆ కార్లలో అక్రమ ఆయుధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కాన్వాయ్‌లో ఏ ఒక్క కారుకు కూడా నెంబర్ ప్లేట్ లేదు. రెండింటికి మాత్రం సైరన్లు ఉన్నాయి. ఓ కారుకు ఉన్న జెండా స్పష్టంగా లేదు. పాదాచారులకు ఇబ్బంది కలిగే రీతిలో కాన్వాయ్‌లోని వాహనాలు దూసుకెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అయితే అజయ్ థాకూరే కార్ల స్టంట్‌కు చెందిన వీడియోను ఆన్‌లైన్‌లో పోస్టు చేశాడు. దీంతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వచ్చాయి. మంగళవారం ఆ గ్యాంగ్‌స్టర్‌ను అరెస్టు చేశారు. అతనిపై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. రిజిస్టర్ కాని వాహనాలతో స్టంట్ చేసినట్లు గుర్తించామని డీసీపీ ఆశిష్ శ్రీవాత్సవ తెలిపారు. ఆ కార్ల ఓనర్లను గుర్తించే పనిలో ఉన్నామన్నారు. వాహనాల చట్టం ఆధారంగా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

# మాజీ మంత్రి హరీశ్‌రావు గృహ నిర్బంధం

## - కోకాపేటలోని ఆయన గృహం వద్ద భారీగా మోహరించిన పోలీసులు

హైదరాబాద్,ప్రజాభూమి

బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్బంధాలు కొనసాగిస్తున్నది. అక్రమ కేసులు, ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు విధిస్తూ ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకోవాలని చూస్తున్నది. ఇందులో భాగంగా సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావును పోలీసులు గృహ నిర్బంధం చేశారు. గురువారం ఉదయంమే కోకాపేటలోని ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఇంట్లో నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. హరీశ్‌రావును కలవడానికి కూడా ఎవరినీ అనుమతించడం లేదు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నేతలను పోలీసులు హౌస్ అరెస్టులు చేస్తున్నారు. కాగా, ఏసీబీ విచారణకు న్యాయవాదితో వెళ్లేందుకు హైకోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం కేటీఆర్ వెంట న్యాయవాదిని అనుమతించకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. కేటీఆర్‌ను విచారించే ఏసీబీ కార్యాలయంలో దర్యాప్తు గదికి పకనే ఉన్న గ్రంథాలయ గదిలో న్యాయవాది ఉండేందుకు అనుమతించాలని స్పష్టం చేసింది. దర్యాప్తు ప్రక్రియను ఆడియో, వీడియో రికార్డింగ్ చేయాలన్న



ప్రతిపాదన పట్ల సానుకూలంగా స్పందించలేదు. గురువారం జరిగే విచారణ తీరును బట్టి అవసరమైతే పిటిషనర్ మళ్లీ కోర్టుకు రావచ్చని తెలిపింది. ఈ మేరకు జస్టిస్ కే లక్ష్మణ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 6న ఏసీబీ దర్యాప్తుకు న్యాయవాదిని వెంటబెట్టుకుని వెళ్తే పోలీసులు అనుమతించకపోవడాన్ని సవాలు చేస్తూ కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం భోజన విరామ సమయంలో హైకోర్టు అత్యవసర విచారణ జరిపింది

# ఆస్ట్రేలియా పర్యటన రద్దు

## - 14న ఢిల్లీకి సీఎం రేవంత్..

హైదరాబాద్,ప్రజాభూమి:



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటన రద్దయింది. 15న ఢిల్లీలో ఏఐసీసీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రేవంత్ హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఈ నెల 14న ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ నెల 14, 15, 16 తేదీల్లో ఆయన దేశ రాజధానిలో పర్యటిస్తున్నారు. అక్కడి నుంచి ఈ నెల 17న ఢిల్లీ నుంచి నేరుగా సింగపూర్ వెళ్లనున్నారు. రెండు రోజుల పాటు సింగపూర్‌లో సీఎం రేవంత్ పర్యటిస్తారు. ఆ తర్వాత 19న సింగపూర్ నుంచి దావోస్ వెళ్తారు. 23వ తేదీ వరకు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది.


# పోలీసుల పనితీరుపై ఫీడ్ బ్యాక్ సేకరణ




కోల్‌సిటీ, ప్రజాభూమి

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, బాధితులతో పోలీస్ సిబ్బంది ప్రవర్తన, పని తీరు, ఫిర్యాదులపై స్పందించిన విధానం గురించి పోలీస్ సిబ్బందిపై ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలుపడానికి రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ పద్ధతిని వినియోగంలోకి తీసుకువచ్చారు. గురువారం డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యూనిట్ అధి కారులతో మాట్లాడి క్యూ ఆర్ కోడ్ గురించి వివరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ నుంచి జూమ్ మీటింగ్ ద్వారా సీపీ శ్రీనివాస్ హాజరయ్యారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరి ధిలో క్యూ ఆర్ కోడ్ పోస్టర్లను ఐదు కంటే తక్కువ కాకుండా ఏర్పాటు చేయాలని, ప్రతి పోస్టర్ ఏ3 సైజులో ఉండాలన్నారు. సీపీ మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ ద్వారా పిటీ షన్, ఎఫ్ఐఆర్, ఈ చలాన్ పాస్‌పోర్టు ధ్రువీకరణ, పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన ప్పుడు పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రవర్త నపై అభిప్రాయాలు నమోదవుతాయ న్నారు. జూమ్ మీటింగ్‌లో అడిషనల్ డీసీసీ(అడ్మిన్) సీ రాజు, ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఆర్ ఏసీ పీలు ప్రతాప్, సుందర్ రావు పాల్గొన్నారు.పండుగ సెలవులకు ఊరికి వెళుతున్న సమ యంలో ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తం గా ఉండాలని రామగుండం కమిషనర్ శ్రీనివాస్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన ఆభరణాలు, డబ్బులు ఇంట్లో ఉంచవద్దని, బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకో వాలన్నారు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచవద్దని, తమతో పాటే తీసుకువెళ్లాలన్నారు. ఇంటి తలుపులకు సెంట్రల్ లాక్ సిస్టం ఉండే తాళాలు బిగించుకో వాలన్నారు. వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేయాలని, ద్విచక్ర వాహనాలకు చైన్స్‌తో లాక్ చేయాలన్నారు. పక్కింటి వారిని ఇంటి పరిసరా లను గమనించాలని చెప్పాలని, ఇంటికి తాళం వేసిన తరువా త తాళం కనబడకుండా డోర్ కర్టన్లు వేయాలన్నారు.

# ప్రముఖ గాయకుడు జయచంద్రన్ ఇక లేరు!



త్రిసూర్,ప్రజాభూమి

ప్రముఖ గాయకుడు పి.జయచంద్రన్ కన్ను మూశారు. చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన కేరళలోని త్రిసూర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. కేరళకు చెందిన జయచంద్రన్ మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో 16 వేలకు పైగా పాటలు పాడారు. జయచంద్రన్ లాంటి దిగ్గజ గాయకుడి మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. అతని పాటలకు గుర్తింపుగా, అతను 1986లో ఉత్తమ మేల్ ప్లేబ్యాక్ సింగర్‌గా జాతీయ అవార్డును గెలుచుకున్నాడు. అలాగే 5 కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డులను పొందాడు. ఆయన రెండు తమిళనాడు రాష్ట్ర చలనచిత్ర అవార్డులను కూడా గెలుచుకున్నాడు.

# యూట్యూబ్‌ను ఎందుకు వాడుకున్నాడో తెల్సా..?



హైదరాబాద్,ప్రజాభూమి

చైన్ స్నాచింగ్ ఎలా చేయాలో యూట్యూబ్ ద్వారా చూసి నేర్చుకొని గొలుసు దొంగతనానికి పాల్పడ్డాడు. చాలా వింతగా ఉంది కదూ.. యూట్యూబ్ చూసి చైన్ స్నాచింగ్ ఎలా చేయాలో నేర్చుకొని గొలుసు దొంగతనానికి పాల్పడిన ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కృష్ణా జిల్లాకు చెందిన కొట్టి సాయిరాం అనే వ్యక్తి నెల క్రితం హైదరాబాద్ నగరానికి వచ్చి ప్రశాంత్ నగర్ ప్రాంతంలోని ఫార్మా కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. ఈ నెల 3వ తేదీన బాలాజీనగర్ లో ద్విచక్ర వాహనం దొంగతనం చేశాడు. పైగా అదే రోజు వివేకానంద నగర్ కాలనీలో శ్వేత అనే ఓ మహిళ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా ఆమె మెడలో నుంచి గొలుసు తెంపుకుని పరారయ్యాడు. వెంటనే చోరీ చేసిన గొలుసును ముత్తూట్ సంస్థలో కుదవ పెట్టి డబ్బులు తీసుకున్నాడు. ఇంకేముంది.. ఎంచక్కా దొంగతనం చేశామా.. దాన్ని నగదుకు బదిలీ చేసుకున్నామా అన్నట్లు దర్జాగా తప్పించుకున్నా అని అనుకున్నాడు.అయితే.. తన గొలుసు పోయిందనే బాధలో బాధితురాలు కూకట్ పల్లి పోలీసులను సంప్రదించింది. జరిగిన విషయం చెప్పి పోలీసుల సహాయం కోరింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసుకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు మొదలుపెట్టారు. రంగంలోకి దిగిన పోలీసులు 180 సీసీ ఫుటేజీలను పరిశీలించి ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసిందీ.. గొలుసు దొంగతనానికి పాల్పడిన వ్యక్తి ఒకరే అని నిర్ధారించుకున్నారు. నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అదే విధంగా పోలీసులు ముత్తూట్ ఫైనాన్స్ కు నోటీసులు జారీ చేసి, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అతనిని అరెస్ట్ చేసి రిమాండుకి తరలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్ రావు పలు సంచలన విషయాలను వెల్లడించారు. నిందితుడు గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ముదినేపల్లిలో సైతం 5 వాహనాలను చోరీ చేసిన కేసులో నిందితుడని తెలిపారు.

# కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న భవనం..

## - స్లాబ్ సెంట్రింగ్ కింద నలిగిన ఏడుగురు కార్మికులు!

ప్రజాభూమి రంగారెడ్డి



రంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. రాజేంద్ర నగర్ పరిధిలోని బండ్లగూడలో నిర్మాణంలో ఉన్న భవనం స్లాబ్ సెంట్రింగ్ కుప్పకూలింది. ఈ ఘటనలో ఏడుగురు కార్మికులకు గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు, క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అతి కష్టం మీద కార్మికులను బయటకు తీసిన స్థానికులు.. ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.నిర్మాణంలో ఉన్న భవనం వద్ద స్లాబ్ కోసం సెంట్రింగ్ కొడుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో ఒక్కసారిగా సెంట్రింగ్ కుప్ప కూలింది. ప్రమాద సమయంలో పదుల సంఖ్యలో కార్మికులు సెంట్రింగ్ కింద ఉన్నట్టు సమాచారం. అయితే ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా, ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలతో స్పాట్‌కు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రాణ నష్టం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు స్థానికులు. ఎలాంటి జాగ్రత్త పాటించకుండా ఓ నిర్మాణ సంస్థ నిర్మాణాలు చేపడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కార్మికుల ప్రాణాల తో చెలగాటం ఆడుతున్న నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# సినీ నటుడు మోహన్ బాబుకు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట..



హైదరాబాద్,ప్రజాభూమి

టాలీవుడ్ సినీ నటుడు మోహన్ బాబుకు సుప్రీం కోర్టులో స్వల్ప ఊరట లభించింది. తదుపరి విచారణ వరకు ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీచేసింది. అలాగే ఈ కేసు ను నాలుగు వారాలకు వాయిదా వేసింది. కొద్ది రోజుల క్రితం జర్నలిస్టుపై మోహన్ బాబు దాడి చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని సుప్రీంకోర్టులో పిటిషన్ పెట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ పై జస్టిస్ సుధాంశు దులియా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా విచారణ జరిపారు. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణ వరకు మోహన్ బాబుపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది .ఈ కేసులో మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. విచారణలో భాగంగా న్యాయస్థానం ఇరువురి తరపు న్యాయవాదులను పలు ప్రశ్నలు అడిగింది. ఇంట్లోకి వచ్చినంత మాత్రాన జర్నలిస్టుపై దాడి చేస్తారా ? అని మోహన్ బాబు తరపు న్యాయవాదులను ప్రశ్నించింది సుప్రీంకోర్టు ధర్మాసనం.

### మోహన్ బాబు తరపు న్యాయవాది వాదనలు..

తన కొడుకుతో గొడవల సందర్భంగా ఈ ఘటన జరిగింది. జర్నలిస్ట్ పై జరిగిన దాడికి బహిరంగంగా క్షమాపణ చెప్పాము. అది కేవలం ఆవేశంలో జరిగింది. బాధితుడికి నష్ట పరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నాను. 76 ఏళ్ల వయసున్న మోహన్ బాబు కావాలని దాడి చేయలేదని.. అది ఆవేశంలో జరిగిందిని.. జర్నలిస్టులు గుంపుగా తన ఇంట్లోకి ట్రెస్ పాస్ చేశారని సినీ నటుడు మోహన్ బాబు తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గి వాదనలు వినిపించారు.

### జర్నలిస్ట్ రంజిత్ తరపున వాదనలు..

రంజిత్‌పై మోహన్ బాబు దాడి చేశారు. అతడిదవడ ఎముక విరికి సర్జరీ చేయాల్సి వచ్చింది. రంజిత్ 5 రోజులపాటు ఆసుపత్రిలో ఉన్నారు. నెల రోజులుగా పైపు ద్వారానే ఆహారం తీసుకుంటున్నారు. దాడి చేయడమే కాకుండా కించపరిచేలా స్టేట్మెంట్ ఇచ్చారు. రంజిత్‌కు ప్రొఫెషనల్‌గా నష్టం జరిగింది. అతడు తన కెరీర్ ను నష్టపోయారని జర్నలిస్టు తరపు న్యాయవాది తెలిపారు.

### సుప్రీంకోర్టు విచారణ..

ఈ కేసులో నష్టపరిహారం కావాలా ? లేదా మోహన్ బాబును జైలుకు పంపాలా ? అని జర్నలిస్టు తరపు న్యాయవాదిని ప్రశ్నించింది సుప్రీంకోర్టు ధర్మాసనం. ప్రతివాదులు దాఖలు చేసే కౌంటర్లో అన్ని విషయాలు స్పష్టం చేయాలని..

తదుపరి విచారణలో జడ్జిమెంట్ ఇస్తామని స్పష్టం చేసింది ధర్మాసనం.

## దండుపాల్యం గ్యాంగ్ సినిమాను మరిపించిన

# అత్తా కోడళ్ళు.. ఎంత దోచేశారో తెలిస్తే షాక్..!




ప్రజాభూమి వరంగల్

అత్తా కోడళ్ళు అంటే కామన్‌గా కస్సు బుస్సులాడుకుంటారనేది నానుడి..! కానీ ఈ అత్తా కోడళ్ళు మాత్రం సంథింగ్ స్పెషల్..! తాళం వేసి ఉన్న ఇళ్ళు కనబడితే చాలు ఇళ్ళు గుల్లే..! కలిసి కన్నం వేసి దొరికినకాడికి దోచుకుంటున్న ఆ ముఠా పోలీసులకు నిద్ర లేకుండా చేశారు. వరంగల్ జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఆ మహిళా దొంగల ముఠాను పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. వారి వద్ద దొంగిలించిన సొత్తంతా రికవరీ చేసి కటకటాల్లోకి పంపారు. అచ్చం దండుపాళ్యం సినిమాను తలపించిన అత్తా కోడళ్ళ దోపిడీ కహాని మీరు తెలుసుకోండి..!పగలంతా చిత్తు కాగుతాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరుకుంటున్నట్టు నటిస్తారు. తాళం వేసి ఉన్న ఇళ్ళను టార్గెట్ చేస్తారు. రాత్రిపూట దోపిడీలకు పాల్పడడం వీళ్ళ హాబీ. ఈ అత్తాకోడళ్ళు అచ్చం దండుపాళ్యం సినిమాను మరిపించే తరహాలో దొంగతనాలకు పాల్పడి, అటు పోలీసులకు.. ఇటు ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఎట్టకేలకు పక్కా ప్లాన్ వేసి, అత్తా కోడళ్ల గుట్టురట్టు చేశారు వరంగల్ జిల్లా పోలీసులు. హనుమకొండలో తాళంవేసి ఇళ్లను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ఈ మహిళా దొంగల ముఠాను ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేశారు. గత నెల రోజులుగా భీమారం, గోపాలపురం, విజయనగర్ కాలనీలో పలు ఇళ్ళల్లో దోపిడీలకు పాల్పడ్డారు. ఇంట్లో ఎవరు లేని సమయాన్ని గమనించి, ఇంటి తాళం పగలగొట్టి అందులోని సొత్తంతా ఎత్తుకుపోయారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరా ఫుటేజ్‌లు, పక్కా ఆధారాలతో దొంగలను గుర్తించారు పోలీసులు. దోపిడీలకు పాల్పడిన ఈ మహిళా దొంగలు వరంగల్ శివారు బుడగ జంగాల కాలనీకి చెందిన లచ్చమ్మ, ఆమె కోడళ్ళు మేరీ, కనకలక్ష్మీగా నిర్ధారించారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, వారి వద్ద నుంచి 17 తులాలకు పైగా బంగారు ఆభరణాలు రికవరీ చేశారు. అత్తా కోడళ్ళు ముగ్గురిని కటకటాల్లోకి పంపారు. చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు ఎరుకుంటున్నట్లు నటించి దోపిడీలకు పాల్పడడం వీళ్ళ హాబీ అని పోలీసులు తెలిపారు.

## నల్లగొండ జిల్లాలో దొంగలు బీభత్సం




నల్లగొండ,ప్రజాభూమి

నల్లగొండ జిల్లాలో దొంగలు బీభత్సం సృష్టించారు. వరుస దొంగతనాలకు పాల్పడుతూ అందిన కాడికి దోచుకొని పరారయ్యారు. వివరాల్లోకి వెళ్తే..మునుగోడు మండల కేంద్రంలో దొంగలు హడలెత్తించారు. వరుసగా ఐదు చోట్ల చోరీకి పాల్పడ్డారు. దుండగులు తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దోపిడీకి పాల్పడ్డారు. మండల కేంద్రానికి చెందిన నాగరాజు స్వీట్ హౌస్‌లో రూ.70,000 నగదు, వారి ఇంట్లోనే 12 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. వడ్డెర గూడెంకు చెందిన ముద్దంగుల నర్సింహా ఇంట్లో రెండు లక్షల యాభై వేల నగదు అపహరించినట్లు సమాచారం. ఇదే గ్రామానికి చెందిన రాసమల్ల శ్రీరాములుకు చెందిన బైక్ అపహారణకు గురైంది. మునుగోడు లోని వెనిగల పురుషోత్తమ్ ఇంట్లో రూ.60,000 నగదు, అరకిలో వెండి ఎత్తుకెళ్లారు. ఫారెస్ట్ ఆఫీస్‌లో సైతం దొంగతనం జరుగడం విశేషం. కాగా, వరుస దొంగతనాలతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతు న్నారు. నిందితులను త్వరగా పట్టుకొని రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

## చించించాల్సిన అవసరం లేదు..

### - సత్యం మీవైపే ఉంది : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



హైదరాబాద్,ప్రజాభూమి

కేటీఆర్ గారూ.. ఏసీబీ కేసులో చింతించాల్సిన పని లేదు.. సత్యం మీ వైపే ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ మొబిలిటీ వ్యాలీ కోసం మీరు విత్తనం నాటారు. ఇది మిలియన్ల డాలర్ల పెట్టుబడిని తీసుకువచ్చేది, తెలంగాణ యువతకు వేల ఉద్యోగాలను సృష్టించేది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రతీకారంతో మత్తులో ఉన్న రేవంత్ రెడ్డి, అజ్ఞానంతో తెలంగాణ రాబరీ వ్యాలీ కోసం విత్తనాలు నాటడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. తెలంగాణను పట్టపగలే అతని కుటుంబం, అనుచరులు దోచుకోవచ్చు. సత్యానికి, అబద్దానికి మధ్య జరుగుతున్న యుద్ధం ఇది. విషానికి, విజన్‌కు మధ్య జరిగే పోరాటం ఇది. చరిత్ర ఎల్లప్పుడూ నిజం వైపే ఉంటుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

## నిజ్జర్ హత్య కేసులో నలుగురికి ఊరట

### - బెయిల్ మంజూరు చేసిన కోర్టు



న్యూఢిల్లీ, ప్రజాభూమి

ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య ఘటనలో అరెస్టయిన నలుగురికి బెయిల్ మంజూరయ్యింది. ఈ హత్యా ఘటన తరవాత భారత్, కెనడా ల మధ్య దౌత్య విభేదాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన టొరంటో పోలీసులు.. గతేడాది నలుగురు భారతీయులను నిందితులుగా పేర్కొంటూ అరెస్టు చేశారు. తాజాగా వారికి బెయిల్ మంజూరైంది.నిజ్జర్ కేసు లో ఫస్ట్ డిగ్రీ అభియోగాలపై కరణ్ బ్రార్, కమల్ ప్రీత్ సింగ్, కరణ్ ప్రీత్ సింగ్, అమర్‌దీప్ సింగ్‌ను గతేడాది మే నెలలో కెనడా పోలీసులు అరెస్టు చేశారు. భారత్‌కు చెందిన వీరిలో ముగ్గురు ఎడ్మంటర్ ప్రాంతంలో నివసిస్తుండగా.. అమర్‌దీప్ బ్రాంప్టన్ వాసి. గత కొన్ని నెలలుగా జైల్లో ఉన్న వీరికి కెనడాలోని దిగువ కోర్టు తాజాగా బెయిల్ మంజూరుచేసింది. అనంతరం ఈ కేసు విచారణను బ్రిటీష్ కొలంబియా సుప్రీంకోర్టుకు బదిలీ చేస్తున్నట్లు తెలిపింది. దీనిపై ఫిబ్రవరి 11న తదుపరి విచారణ జరగనుంది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ 2023 జూన్‌లో బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ ఘటన వెనక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ అప్పట్లో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. వాటిని సమర్థించే ఆధారాలు ఇవ్వాలని.. ఆ తర్వాతే తదుపరి చర్యలు తీసుకుంటామని పలుమార్లు స్పష్టంగా చెప్పింది. అయినప్పటికీ కెనడా మాత్రం ఆరోపణలు చేయడం మానలేదు. ఈక్రమంలోనే నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సంజయ్‌వర్మ సహా ఆ దేశంలోని మన దౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పించింది. అదే సమయంలో దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించాలన్న నిర్ణయం తీసుకుంది. దీంతో ఒట్టావా కూడా మన దౌత్యవేత్తలపై బహిష్కరణ వేటు వేసింది.

# టికెట్ ఏదైనా యాప్ ఒక్కటే..

### - అందుబాటులోకి మీ టికెట్..!

హైదరాబాద్, ప్రజాభూమి

ఇక నుంచి టికెట్ ఏదైనా 'మీ టికెట్' యాప్ ఒక్కటీ మీ దగ్గరుంటే చాలు. ఆర్టీసీ, మెట్రో టికెట్లు, తెలంగాణలోని అన్ని ప్రముఖ దేవాలయాల్లో దర్శనం, ఇతర సేవలు లభించ నున్నాయి. ఇందుకు సంబంధించిన టికెట్లు, పార్కులు, ఇతర పర్యాటక స్థలాల్లో క్యూలైన్లలో నిరీక్షించాల్సిన అవసరం లేదు. ఒకే ఒక్క క్లిక్‌తో మీసేవ రూపొందించిన టికెట్ యాప్ లో ఎంట్రీ టికెట్లను బుక్ చేసుకోవచ్చు. తెలంగాణ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ సర్వీసెస్ డెలివరీ(ఈఎస్డీ) రూపొందించిన అడ్వాన్స్డ్ 'మీ టికెట్' యాప్ ను ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు గురువారం(జనవరి 9) సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు.ప్రజలకు సుపరిపాలన అందించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు మంత్రి శ్రీధర్ బాబు. టెక్నాలజీ సాయంతో పౌర సేవలను ప్రజల ముంగిటకు చేరవేస్తున్నామన్నారు. ఈ ప్రక్రియలో సంబంధిత నిపుణులను భాగస్వామ్యం చేస్తున్న మంత్రి. అన్ని రకాల టికెట్ బుకింగ్స్ ను ఒకే ప్లాట్ ఫాంపైకి తెచ్చేందుకు వీలుగా ఈ యాప్ ను రూపొందించామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇలాంటి తరహా యాప్ లను మరిన్ని అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. ఈ యాప్ లో తెలంగాణలోని 15 ప్రముఖ దేవాలయాలు, 129 పార్కులు, 54 బోటింగ్



ప్రదేశాలు, జూ, మెట్రో, ఆర్టీసీ, మ్యూజియాలు, ప్లే అండ్ ఎంటర్ టైన్ మెంట్ జోన్స్ కు సంబంధించిన టికెట్లను తీసుకోవచ్చని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.అంతేకాకుండా ఈ యాప్ ద్వారా జీహెచ్ఎంసీ పరిధిలోని కమ్యూనిటీ హాళ్లు, జిమ్ లు, స్పోర్ట్ కాంప్లెక్స్ లను బుకింగ్ చేసుకోవచ్చు. మీరు ఎంచుకున్న లొకేషన్ కు సమీప ప్రాంతాల్లోని చూడదగిన ప్రదేశాలుంటే.. ఆ సమాచారం కూడా యాప్ లో ఆటోమేటిక్‌గా కనిపిస్తుందని మంత్రి తెలిపారు. 'ఈ యాప్ ను చాలా సులువుగా వినియోగించుకోవచ్చు. యూపీఐ ద్వారా చెల్లింపులు చేయొచ్చు. ఇతర ప్లాట్ ఫాంల మాదిరిగా ఈ యాప్ లో అదనంగా ఎలాంటి ఛార్జీలను వసూలు చేయం' అని మంత్రి వివరించారు.

# ఒక్కో సినిమాకు ఒక్కో తీరా..?

### - గేమ్ ఛేంజర్‌కు ఎందుకు అదనపు షోలు

### - సీఎం రేవంత్‌పై ఫైర్ అయిన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

హైదరాబాద్,ప్రజాభూమి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు నాల్కల ధోరణి మరోసారి నిరూపితమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. గేమ్ ఛేంజర్ సినిమాకు ఎందుకు అదనపు షోలు..? టికెట్ రేట్ల పెంపు ఎందుకు..? అని దేశపతి ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. గేమ్ ఛేంజర్ సినిమాకు టికెట్ల రేట్ల పెంపు, అదనపు షోలకు అనుమతిస్తూ జారీ చేసిన జీవోతో రేవంత్ రెడ్డిది రెండు నాల్కల ధోరణి అని అర్థమైపోయింది. టికెట్ల పెంపుదల ఉండదు అని అసెంబ్లీ సాక్షిగా సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రతిజ్ఞ చేశారు. ఆయన ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారు. ఈ జీవోపై వివరణ ఇవ్వాలి. గేమ్ ఛేంజర్ సినిమా వచ్చేసరికి రేట్ల పెంపుదలకు అవకాశం ఇచ్చారు. ఆయనకు ప్రత్యేకమైన ప్రివిలేజ్ ఎందుకు..? ఇక నుంచి బెనిఫిట్ షోలు, అదనపు షోలు ఉండవని సీఎం నెల రోజుల క్రితం అసెంబ్లీలో ప్రకటించారు. మరి గేమ్ ఛేంజర్‌కు ఎందుకు ప్రివిలేజ్ ఇస్తున్నారు అని దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు. నిజానికి దిల్ రాజు అనే వ్యక్తి తెలంగాణ ఉద్యమంలో ఎప్పుడు కూడా కలిసి రాలేదు. ఏ ఒక్క రోజు కూడా తెలంగాణకు అండగా నిలబడలేదు. సంక్రాంతికి వస్తున్నాం



ఫంక్షన్‌లో తెలంగాణ కల్చర్‌ను దిల్ రాజు అవమానించాడు. ఆయనకు ఆంధ్రాలోనే సినిమాలకు వైబ్ ఉంటుందట. తెలంగాణలో వైబ్ ఉండదట. అయితే తెలంగాణలో సినిమాలు మానుకో దిల్ రాజు. కల్లు, మాంసం దుకాణాలు పెట్టుకో.. ఇక్కడ వైబ్ ఉంటుంది. నీకు కావాల్సింది వైబ్ కదా. ఇక్కడి సినిమాలకు వైబ్ ఉండదని అంటున్నవ్ కదా.. అని దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు. సినిమా టికెట్ రేట్లు పెంచమన్న రేవంత్ రెడ్డి పూటకోమాట మార్చుతున్నాడు. సినిమాటోగ్రఫి శాఖ మంత్రి టికెట్ రేట్ల పెంపుదల ఉండదని ప్రకటించారు. మరి దీనిపై సమాధానం చెప్పాలి. సినిమాలు విడుదలైతే టికెట్ రేట్లు పెంచి పేద ప్రజల జేబులు లూటీ చేయొద్దన్నాడు రేవంత్ రెడ్డి. మరి గేమ్ ఛేంజర్‌కు ఎందుకు పెంచాల్సిన అవసరం వచ్చింది. నిజాయితీ లేని ముఖ్యమంత్రి, మంత్రులు ఉండటం దురదృష్టకరమని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## పండుగ వేళ బస్సుల్లో మహిళలకు

# ఉచిత ప్రయాణం అమల్లోనే ఉంటుందా..?

హైదరాబాద్,హైదరాబాద్

సంక్రాంతి నేపథ్యంలో హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను టీజీఎస్‌ఆర్టీసీ నడుపుతోంది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయనుంది.సంక్రాంతి పండుగకు నడిపే ప్రత్యేక బస్సులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం 1.50 వరకు టికెట్ ధరలను టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు తిరిగే స్పెషల్ బస్సులకు మాత్రమే సవరించిన చార్జీలు వర్తిస్తాయి. ఈ నెల 10, 11, 12 తేదిలతో పాటు తిరుగు ప్రయాణ రద్దీ ఎక్కువగా ఉండే 19, 20 తేదిల్లో మాత్రమే సవరించిన చార్జీలు అమల్లో ఉంటాయి. స్పెషల్ బస్సులు మినహా రెగ్యూలర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం యథావిధిగా అమల్లో ఉంటుంది.ప్రధాన పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ.. రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరతగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వాటిని ఆయా రూట్లలో నడిపిస్తుంది. ఆ స్పెషల్ బస్సులకు



అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.50 వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం ఈ సంక్రాంతికి కేవలం 5 రోజులు పాటు టికెట్ ధరలను టీజీఎస్‌ఆర్టీసీ సవరించింది.

# పండగకు ఊరెళ్లేవారికి పోలీసులు సూచనలు..

హైదరాబాద్,ప్రజాభూమి

తెలుగు ప్రజల పెద్ద పండుగ సంక్రాంతి. కొత్త ఏడాదిలో మొట్టమొదట వచ్చే పండుగ. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ఇంటికి చేరి ఆనందంగా ఉండే సమయం. అందుకే రైతు, కూలీ, ధనిక, పేద అనే తేడా లేకుండా ఉన్నంతలో అందరూ సంతోషంగా ఈ పండుగను జరుపుకుంటారు. ఈ సమయంలోనే వివిధ రకాల కళాకారులు బయటకు వస్తారు. గంగిరెద్దులవారు, చెంచులు, హరిదాసులు ఇలా రకరాల వేషధారులు పండుగ వేళ ఇల్లిల్లూ తిరుగుతూ వారిచ్చే దానాలు తీసుకుంటూ దాతలకు ఆశీర్వాదాలు ఇస్తుంటారు. అంతటి విశిష్టమైన పండుగకు వివిధ ప్రాంతాల్లో ఉన్నవారంతా సొంతూళ్లకు వెళ్తారు. అలా సొంతూళ్లకు వెళ్లేవారికి తెలంగాణ పోలీసులు ఓ హెచ్చరిక చేస్తున్నారు.ఉద్యోగ, వ్యాపార, వాణిజ్య ఇతరత్రా వ్యవహారాలతో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు ఈ పండుగకు ప్రత్యేకంగా సొంతూళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో ఆనందంగా గడుపుతుంటారు. ఈ కారణంగా నగరాల్లో సగానికిపైగా ఇళ్లకు తాళాలు వేసి ఉంటాయి. ప్రజలు సొంతూళ్ల బాట పట్టడంతో నగరాల్లోని పలు ఏరియాలు జనాలు లేక నిర్మానుష్యంగా కనిపిస్తుంటాయి. ఇదే అదునుగా దొంగలు తమ చేతికి పనిచెబుతారు. ఇళ్ల తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతుంటారు. ఈ నేపథ్యంలో పండుగ సమయాల్లో సొంతూళ్లకు వెళ్లే వారికి తెలంగాణ పోలీసులు కీలక సూచనలు చేశారు.దొంగల నుంచి తాళం వేసిన మీ ఇంటిని కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, వాటి పనితీరును పరిశీలించుకోవాలని, ఇంట్లో లైట్లు వేసి వెళ్లాలని, బంగారం, నగదు వంటి విలువైన వస్తువులు ఇళ్లలో ఉంచవద్దని, తాళం వేసిన సంగతి తెలియకుండా



కర్టెన్ వేసి ఉంచాలని, పక్కింటివారికి సమాచారం ఇవ్వాలని, బీరువా తాళాలు ఇళ్లలో పెట్టవద్దని పోలీసులు సూచనలు చేశారు. ఊరెళ్లే వారు తమ అడ్రస్, ఫోన్ నెంబర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇవ్వాలని, విలువైన వస్తువులు ఇళ్లలో ఉంచవద్దని, వాహనాలను రోడ్డు బయట కాకుండా ఇంటి ఆవరణలో పార్క్ చేసుకోవాలని, సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో చూసుకుంటూ ఉండాలని తదితర సూచనలు చేశారు. ఈ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# చరిత్రలో చూడని ఘోరం ఇది

- ఖచ్చితంగా ప్రభుత్వం చేసిన హత్యలే
- తిరుపతి ఘటనలో చంద్రబాబు నిర్లక్ష్యం నిజం
- భజన పరుల కారణంగానే తిరుపతి ఘటన
- ఛైర్మన్, ఇవో తదితరులపై చర్యలు తీసుకోవాలి
- సనాతన సంరక్షకుడు ఏంచేస్తున్నారు
- పవన్ కళ్యాణ్ తదితరులపై రోజా విసుర్లు

తిరుపతి, ప్రజాభూమి



తిరుమల చరిత్రలో ఎప్పుడూ జరగని ఘోరం చూశామని మాజీ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. చంద్రబాబు అసమర్థత ఈ ఘటనతో స్పష్టమైందని విమర్శిచారు.. ఘటనకు కారణమెవరో కనుక్కోకుండా నీతి మాలిన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. అధికారులను, టీటీడీ బోర్డును ఎవరు పెట్టారని ప్రశ్నించారు.. భక్తులకు సర్వీస్ చేయాలన్న ఉద్దేశ్యం ఎవరికి లేదన్నారు.. అధికారులు చంద్రబాబు దగ్గర భజన చేస్తూ తిరుగుతూ భక్తులను గాలికి వదిలేశారని విమర్శించారు.. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనకు ఎవరు బాధ్యులో తేల్చాలని డిమాండ్ చేశారు. అసమర్థ టీటీడీ చైర్మన్, ఎస్పీ, కలెక్టర్ వలనే ఈ పరిస్థితి వచ్చిందని.. వీరు ఎవరికీ భక్తి లేదన్నారు. చంద్రబాబు భజనే వీరికి ముఖ్యమంటూ విరుచుకుపడ్డారు. పోలీసులను చంద్రబాబు సేవలో పెట్టారని.. వచ్చిన భక్తులకు కనీసం సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆరోపించారు. ఇది ప్రభుత్వం చేసిన హత్యలే అని.. అందరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. హీరో అల్లు అర్జున్‌కు సంబంధం లేకుండా తొక్కిసలాట జరిగితే ఆయనపై కేసు పెట్టారని.. మరి తిరుపతి ఘటనలో చంద్రబాబు నుంచి బీఆర్ నాయుడు, ఎస్పీలపై కేసులు పెట్టాలన్నారు. గత ఏడాది వైసీపీ హయాంలో ఎలా చేశామో అందరూ చూశారన్నారు. భక్తులకు కనీస సదుపాయాలు లేవు.. ఘటనకు నిర్లక్ష్యం కారణం కాదు.. ఇవి ప్రభుత్వం చేసిన హత్యలు.. తెలంగాణలో చూసాం.. ఓ ఘటనలో మహిళ చనిపోతే అల్లు అర్జున్ పై కేసు పెట్టారు.. ఈ ఘటనలో చంద్రబాబు నుంచి క్రింది స్థాయి అధికారులు బాధ్యత వహించాలి.. ఘటనను ప్రమాదవశాత్తూ జరిగిన ఘటనలా కేసులు నమోదు చేశారు.. విజయవాడ హైందవ శంఖారావంలో చెప్పారు.. హిందువులను కాపాడాలని చెప్పారు.. ఇప్పుడు ఆ పీఠాధిపతులు ఏమయ్యారు.. తిరుమల లడ్డుపై బీజేపీ, టీడీపీ నేతలు ఎన్ని మాట్లాడారో అందరూ చూశారు.. మీరు చేస్తే కరెక్టు.. మరొకరు చేస్తే తప్పు అన్నట్లు చేస్తున్నారు.. ప్రధాని మోడీకి ఒకటే విజ్ఞాపన చేస్తున్నా.. బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. సనాతన యోధుడు ఈ ఘటనకు ఏ ప్రాయశ్చిత్తం చేస్తారు.. చంద్రబాబుతో రాజీనామా చేయిస్తారా.. మీరు చేస్తారా.. అంటూ పవన్ కళ్యాణ్‌పై విమర్శలు గుప్పించారు. హోం మంత్రి కేవలం ఇతరులను తిట్టడానికి తప్ప లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయటానికి పనికి రావటం లేదు.. తొక్కిసలాటకు కారణమైన బాధ్యుతలపై క్రిమినల్ కేసులుపెట్టి లోపలేయాలి.. చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చి వల్ల గోదావరి పుష్కరాల్లో 29 మంది ప్రాణాలు కోల్పోయారు.. ఘటనకు నిర్లక్ష్యం కారణం కాదు.. ప్రభుత్వం చేసిన హత్యలు.. చంద్రబాబు వైఫల్యం, అసమర్దత వల్లే ఇంతమంది చనిపోయారు.‘ అని మాజీ మంత్రి రోజా వ్యాఖ్యానించారు. చంద్రబాబు అసమర్ధ పాలనకు నిదర్శనంగా తిరుపతి ఘటన ఉందని మాజీ మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ కూడా దీనిపై స్పందించాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దారుణాలు జరుగుతున్నాయని అంటూ కామెంట్స్ చేశారు. సనాతన యోధుడిని అని చెప్పుకునే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారని నిలదీశారు. కూటమి ప్రభుత్వం ఆరుగురిని చంపేసిందని.. ఎవరి నిర్లక్ష్యం వలన జరిగిందో తేల్చాలన్నారు. అందరిపై కేసులు పెట్టించుకుని విచారణ జరిపించుకోవాలని అన్నారు. చంద్రబాబు లెగ్ మహిమ వలన ఎప్పుడూ జనాల చావులు తప్పటం లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గోదావరి పుష్కరాల సమయంలో 29 మంది చనిపోయారని.. విజయవాడలో వరదల వలన 60 మంది చనిపోయారని.. అదంతా చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం వలనే అంటూ ఆరోపణలు గుప్పించారు. అయినా సరే ఈ పాలకులకు బాధ అనిపించటం లేదన్నారు. గేమ్ ఛేంజర్ సినిమా ఫంక్షన్ మీద ఉన్న పిచ్చి శ్రీవారి భక్తుల మీద ఎందుకు చూపటంలేదని ప్రశ్నించారు. టీటీడీని టీడీపీ ఆఫీసులాగ మార్చేశారని దుయ్యబట్టారు. వైకుంఠ ఏకాదశికి ఎలాంటి సౌకర్యాలు కల్పించాలో టీటీడీ ఛైర్మన్‌కు తెలీదన్నారు. ఆయనకు భక్తి భావమే లేదని.. అలాంటి వారికి ఛైర్మన్ పదవి ఎలా ఇస్తారని అన్నారు. ఎవరిని బలి చేద్దామా? అని టీటీడీ, ప్రభుత్వం ఆలోచన చేస్తోందంటూ వ్యాఖ్యలు చేశారు. ఎస్పీని రక్షించటానికి డీఎస్పీ మీదకు నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం సిన్సియర్‌గా స్పందించి విచారణ జరపాలని మాజీ మంత్రి ఆర్కే రోజా డిమాండ్ చేశారు.

## ఢిల్లీ ఎన్నికల్లో ఒక్కస్థానం నుంచే పోటీ చేస్తున్నా : కేజ్రీవాల్



న్యూఢిల్లీ,ప్రజాభూమి

దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయాలు వేడెక్కాయి. మరో నెల రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో.. అధికార, విపక్ష పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్నారంటూ బీజేపీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. న్యూ ఢిల్లీతోపాటు మరో స్థానం నుంచి కేజ్రీ పోటీ చేయబోతున్నారంటూ బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపై కేజ్రీవాల్ తాజాగా స్పందించారు. బీజేపీ నేతల ఆరోపణలను ఖండించారు. తాను కేవలం ఒక్క స్థానం నుంచే పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా, న్యూ ఢిల్లీ స్థానం నుంచి కేజ్రీ వరుసగా నాలుగోసారి పోటీకి సిద్ధమయ్యారు. ఈ స్థానం నుంచి కేజ్రీవాల్‌పై బీజేపీ తరపున మాజీ ఎంపీ పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ పోటీ చేస్తున్నారు. మరోవైపు 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు 67, 62 స్థానాలతో ఆప్ క్లీన్ స్వీప్ చేసింది. హ్యాట్రిక్ విక్టరీతో మూడోసారి అధికారంలోకి రావాలని ఆ పార్టీ భావిస్తున్నది. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

## తొక్కిసలాట ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి



అమరావతి, ప్రజాభూమి

తిరుపతి తొక్కిసలాట ఘటనపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీవారి భక్తులు మృతి చెందడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఈ దుర్ఘటనలో గాయపడ్డవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వైకుంఠ ఏకాదశి దర్శనం కోసం వచ్చిన భక్తులు ఇలా ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచార కరమని అన్నారు. తక్షణం అక్కడ పరిస్థితులను చక్కదిద్దడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న భక్తులు త్వరగా కోలుకోవాలని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. తొక్కిసలాట జరిగి భక్తులు మరణించడం తిరుపతి ఆలయ చరిత్రలోనే ఇది తొలిసారి. గాయపడ్డవారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని అధికారులను కోరారు.

## అలా అయితే ఇండియా కూటమి ముగించండి : ఒమర్ అబ్దుల్లా



న్యూఢిల్లీ,ప్రజాభూమి

జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం పార్లమెంట్ ఎన్నికల వరకే అయితే ‘ఇండియా’ కూటమి పొత్తును ముగించాలని సూచించారు. ఆ కూటమికి నాయకత్వం, ఎజెండా వంటివి ఏమీ లేకపోవడాన్ని ఆయన విమర్శించారు. ‘ఇండియా’ కూటమిలో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయడంపై గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఒమర్ అబ్దుల్లా సమాధానమిచ్చారు. ‘దీని గురించి నేను ఏమీ చెప్పలేను. ఎందుకంటే ఢిల్లీ ఎన్నికలతో మాకు సంబంధం లేదు. ఆప్, కాంగ్రెస్, క్షేత్రస్థాయిలో ఉన్న ఇతర పార్టీలు బీజేపీని ఎలా ఎదుర్కోవాలో నిర్ణయించుకోవాలి’ అని అన్నారు. కాగా తనకు తెలిసినంత వరకు ‘ఇండియా’ బ్లాక్‌కు ఎలాంటి కాలపరిమితి లేదని ఒమర్ అబ్దుల్లా తెలిపారు. అయితే దురదృష్టవశాత్తు కూటమి సమావేశాన్ని నిర్వహించడం లేదని చెప్పారు. దీంతో కూటమి నాయకత్వం, ఎజెండా, ఉనికి గురించి తనకు స్పష్టత లేదని అన్నారు. ‘అది (ఇండియా బ్లాక్) కేవలం పార్లమెంట్ ఎన్నికల కోసమే అయితే వారు కూటమిని ముగించాలి’ అని సూచించారు.

## లడ్డూను రాజకీయం చేసినందుకే ఈ దుర్ఘటన

- తిరుపతి తొక్కిసలాటపై మాజీమంత్రి గుడివాడ దిగ్భ్రాంతి

విశాఖపట్నం,ప్రజాభూమి



తిరుపతిలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు మృతి చెందడంపై మాజీ మంత్రి, వైసీపీ అగ్రనేత గుడివాడ అమర్నాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ..తీవ్రంగా స్పందించారు. గురువారం విశాఖలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తిరుపతి తొక్కిసలాట ఘటన బాధకరమని అన్నారు. ఈ ఘటన చాలా దురదృష్టకరం.. దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలి.. ఎక్స్‌గ్రేషియో కోటి రూపాయలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లడ్డూని రాజకీయం చేశారు.. అందుకే ఇలాంటి పరిణామాలు జరుగుతున్నాయని భక్తులు భావిస్తున్నారని అన్నారు. ఇందుకు కారణమైన వారి మీద కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుల కుటుంబాలకు వైసీపీ తరపున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని గుడివాడ అమర్నాథ్ అన్నారు. మోదీ భజన మానేసి తిరుపతిలో భక్తుల, సౌకర్యాల మీద దృష్టి పెడితే ప్రాణాలు పోయేవి కాదని అన్నారు. గతంలో పవన్ కల్యాణ్ సనాతన దీక్ష, హిందూ ధర్మ దీక్ష చేశారు ఇప్పుడు ఏ దీక్ష చేస్తారో చూస్తామని అన్నారు. ఈ పాప పరిహారం ఎలా సరిదిద్దుకుంటారో, సనాతన ధర్మాన్ని కాపాడే నాయకుడు ఇప్పుడేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ఎలాంట్ గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో స్పష్టమైన ప్రకటన ఎందుకు ఇప్పించలేదని ప్రశ్నించారు. నిన్న మోదీ ఏపీకి ఎలాంటి హామీలు ఇవ్వలేదన్నారు. ఏపీ అభివృద్ధిపై మోదీ కట్టుబడి ఉన్నారా అని నిలదీశారు. గ్రీన్ హైడ్రోజన్, బల్క్ డ్రగ్ పార్క్ ఈ ప్రాజెక్టులు అన్ని మెజార్టీ గతంలోనివేనని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖపట్నానికి కొత్తగా ఏం తెచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. నిన్న సమావేశంలో ప్రధాని మోదీ భజన తప్పితే, ఏం కనిపించలేదని విమర్శించారు. స్టీల్ ఎలాంట్ గురించి కనీసం ఒక మాట.. ఎందుకు మాట్లాడలేదని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ నిలదీశారు.

## విద్యాశాఖ సెక్రెటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి యోగితా రాణా

హైదరాబాద్,ప్రజాభూమి




విద్యాశాఖ సెక్రెటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి యోగితా రాణా నియమితులయ్యారు. 2003 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రాణా.. ప్రస్తుతం సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా భాద్యతలు నిర్వ హిస్తున్నారు. అయితే విద్యాశాఖ సెక్రెటరీగా ఉన్న బుర్రా వెంకటేశంను రాష్ట్ర ప్రభుత్వం గతేడాది డిసెంబర్ లో టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించింది. దీంతో ఎన్ శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. తాజాగా యోగితా రాణాను సెక్రెటరీగా నియమిం చడంతో శ్రీధర్‌ను ఆ బాధ్యతల నుంచి విద్యాశాఖ రిలీవ్ చేసింది. కాగా, ఎన్. శ్రీధర్‌కు గనుల శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. అదేవిధంగా 2006 బ్యాచ్‌కు చెందిన కే. సురేంద్ర మోహన్‌ను రవాణా శాఖ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు జారీచేశారు. యోగితా రాణా.. 2003 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి. 2002లో సివిల్ సర్వీసెస్‌లో మూడో ప్రయత్నంలో ఐఆర్‌టీఎస్‌కు ఎంపికయ్యారు. 2003లో సివిల్స్‌లో నాలుగో ప్రయత్నంలో ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడంతో విశాఖ జిల్లాలో ఏడాదిపాటు శిక్షణ తీసుకున్నారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్‌గా, రంపచోడవరం ఐటీడీఏ పీఓగా పనిచేశారు. ఆ తర్వాత యూఎన్‌డీపీలో మూడున్నరేండ్లు బాధ్యతలు నిర్వహించారు. 2017లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తూ ‘ఈ-నామ్’ అమలులో జాతీయ స్థాయిలో ప్రధాని మోదీ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.

## క్షతగాత్రులకు మంత్రి సత్యకుమార్ పరామర్శ

- మొత్తం ఆరుగురే చనిపోయారని వెల్లడి
- ఘటనకు బాధ్యులపై కఠినచర్యలు తప్పవని హెచ్చరిక

తిరుపతి, ప్రజాభూమి



ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తిరుపతి తొక్కిసలాట బాధితులను పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుపతి తొక్కిసలాట ఘటన బాధాకరమన్నారు. మృతుల సంఖ్యపై స్పష్టత ఇచ్చారు. ‘చిన్న చిన్న దెబ్బలు తగిలిన అందరూ కోలుకుంటున్నారు.. ఒక వ్యక్తి కి ఫాక్చర్ గాయాలు ఉన్నాయి.. తొక్కిసలాట లో ఐదుగురు చనిపోయారు.. క్యూ లైన్ లో అస్వస్థత కు గురై ఒకరు చనిపోయారు.. మృతి చెందిన ఆరుగురు మినహా , తీవ్ర గాయాలు ఎవరికి లేవు.. స్విమ్స్ లో 29 మందికి ఇప్పటికీ చికిత్స అందిస్తున్నారు.. జరిగిన ఘటన వెనుక ఎవరి నిర్లక్ష్యం ఉన్నా కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. తిరుపతిలో తొక్కిసలాట ఘటనలో ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. క్షతగాత్రులు పద్మావతి వైద్య కళాశాలలో చికిత్స పొందుతున్నారు. వారిని ఈవో శ్యామలరావు పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తొక్కిసలాట ఘటన దురదృష్టకరమన్నారు. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారని.. 41 మందికి గాయాలయ్యాయని తెలిపారు. ప్రస్తుతం విచారణ జరుగుతోందని పేర్కొన్నారు. డీఎస్పీ గేట్లు తెరవడం వల్లే ఘటన జరిగినట్లు ప్రాథమికంగా తేలినట్లు చెప్పారు. విచారణ తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. ‘ప్రాథమిక చికిత్స అనంతరం కొందరిని వైద్యులు డిశ్చార్జి చేశారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారికి చికిత్స జరుగుతోంది.‘ అని వెల్లడించారు. ఇదిలా ఉండగా..మంత్రులు అనిత.. ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్ రుయా ఆసుపత్రిలోని మార్చురీ వద్దకు చేరుకున్నారు. ఈ ఘటనకు దారి తీసిన పరిస్థితులను కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ సుబ్బరాయుడు వారికి వివరించారు. బాధితులను మంత్రులు పరామర్శించారు. కుటుంబీకులను కోల్పోయిన బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఏపి అప్పుడూ.. ఇప్పుడూ ఐటి కేంద్రమే

- డిజిటల్ టెక్నాలజీ సదస్సులో కేంద్రమంత్రి రామ్మోహన్



విశాఖపట్నం,ప్రజాభూమి

ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ ఐటీకి కేంద్రంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన ఏపీ డిజిటల్ టెక్నాలజీ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 'సీఎం చంద్రబాబు ఐటీతో పాటు డీప్ టెక్నాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. దీనికి ప్రధాన కేంద్రంగా విశాఖను తయారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఎక్కడికి వెళ్లినా విశాఖను టెక్ హబ్‌గా ప్రమోట్ చేస్తున్నారు. బుధవారం ప్రధాని మోదీ రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. లోకేశ్ కృషితో విశాఖలో టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభించనుంది. గూగుల్ కూడా పెట్టుబడులు పెట్టనుంది. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ వచ్చాకే అభివృద్ధి ఒక స్థాయిలో పెరిగింది. విశాఖకు బహుళ జాతి సంస్థలు పెట్టుబడులతో వస్తే నగరం బాగా అభివృద్ధి చెందుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ, ఉత్తరాంధ్రపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. భవిష్యత్తులో ఈ నగరాన్ని ప్రపంచానికే గర్వ కారణంగా నిలిచేలా తీర్చిదిద్దుతాం. పౌర విమానయాన శాఖ తరపున డ్రోన్ టెక్నాలజీ, ఏవియేషన్‌లో ఏపీకి ప్రాధాన్యత ఇస్తున్నాం' అని రామ్మోహన్‌నాయుడు చెప్పారు.

# ఈనెలలోగా పౌర స్మృతి బిల్లును పాస్ చేస్తాం

- సీఎం పుష్కర్ సింగ్ ధామి



బరేలీ,ప్రజాభూమి

ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఈ నెల నుంచే ఉమ్మడి పౌర స్మృతి అమలు కానున్నది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర సీఎం పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. యూపీలోని బరేలీలో జరినగి ఓ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. 29వ ఉత్తరయాని మేళాను సీఎం ధామి ప్రారంభించారు. 2024, ఫిబ్రవరి ఏడవ తేదీన ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉమ్మడి పౌర స్మృతి బిల్లును పాస్ చేసింది. ఆ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం వెంటనే దక్కింది. ఆ తర్వాత మార్చి 12, 2024లో నోటిఫికేషన్ జారీ చేశారు. ఉమ్మడి పౌర స్మృతి 2024 చట్టాన్ని రూపొందించారు. జనవరి 2025 నుంచి ఆ చట్టాన్ని పూర్తిగా అమలు చేయనున్నట్లు చెప్పారు. యూసీసీ అమలు కోసం ప్రత్యేక పోర్టల్, మొబైల్ యాప్ డెవలప్ చేశారు. మహిళలు, పిల్లల సాధికారతే లక్ష్యంగా యూసీసీ అమలు ఉంటుందని సీఎం ధామి గతంలో తెలిపారు.

# టిటిడి నిర్లక్ష్యమే కొంప ముంచింది

- మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలి
- మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ డిమాండ్



తిరుపతి,ప్రజాభూమి

తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో టీటీడీ విజిలెన్స్, పోలీసుల వైఫల్యమే కారణమని టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు . తిరుమలలో వైకుంట ద్వార దర్శనం సందర్భంగా తిరుపతిలో ఏర్పాటు చేసిన టోకెన్ల జారీ కేంద్రంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు చనిపోగా 48 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై ఆయన గురువారం తిరుపతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వేలాది మంది భక్తులు టోకెన్ల కోసం కేంద్రాలకు రాగా కొద్ది మంది మాత్రమే అక్కడ పోలీసులు ఉండడంతో భక్తులను నియంత్రించలేకపోయారని ఆరోపించారు. వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లపై నెలరోజులుగా రోజుకో సమీక్షను నిర్వహించి చివరకు చేతులెత్తేయడంతో ఘటన జరిగిందని విమర్శించారు. పనిచేసేవారు తక్కువై, పర్యవేక్షించే వారు ఎక్కువయ్యారని పేర్కొన్నారు. చంద్రబాబుకు ఆర్భాటం ఎక్కువ, ఆచరణ తక్కువ ఉంటుందని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ సమర్ధవంతంగా పనిచేసిందని గుర్తు చేశారు. భక్తులకు మేలైన నిర్ణయాలే తీసుకున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రస్తుత టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు టీటీడీని రాజకీయ క్రీడా మైదానంగా మార్చివేశారని దుయ్యబట్టారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ తప్పిదమేనని అన్నారు. మృతుల కుటుంబాలకు రూ. కోటి, క్షతగాత్రులకు రూ. 20 లక్షల పరిహారాని చెల్లించాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మాన్ని రక్షిస్తామన్న పవన్‌కల్యాణ్ ఇప్పుడేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

# తిరుపతి ఘటనపై భిన్న వాదనలు

- డిఎస్పీ అత్యుత్సాహంతోనే ఘటన
- తగినంత మంది పోలీస్ సిబ్బంది లేకపోవడంతో దుర్ఘటన



తిరుపతి,ప్రజాభూమి

పవిత్ర వైకుంఠ ఏకాదశి రోజున తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలని భావించిన వారు టోకెన్లు తీసు కునే లోపే తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తిరుపతిలో జరి గిన తొక్కిసలాట ఘటన అందరినీ తీవ్రంగా కలిచివేసింది. అసలు ఈ దుర్ఘటనకు సంబంధించి తప్పు ఎవరిదనే దానిపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. టోకెన్లు తమ వరకూ రావేమో అని కొందరు భకు_లు అత్యుత్సాహం ఓ కారణమంటూ కొందరు వాదిస్తున్నారు. అయితే, అధిక సంఖ్యలో భక్తులు వస్తా రని తెలిసినా తగిన రీతిలో అధికారులు, పోలీసులు ఏర్పాట్లు చేయలేదని కొందరు విమర్శిస్తున్నా రు. పోలీసుల అత్యుత్సాహం కూడా దీనికి కారణమని భావిస్తున్నారు. ఓ సెంటర్ వద్ద భక్తురాలు అస్వస్థ తకు గురి కావడంతో డీఎస్పీ గేట్లు తెరవడంతోనే తోపులాట జరిగిందని ఇప్పటికే టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రకటించారు. మరోవైపు, ఈ ఘటనపై సీఎం చంద్రబాబుకు అధికారులు నివేదిక అంద జేశారు. 'తొక్కిసలాట జరిగినా డీఎస్పీ సరిగా స్పందించలేదు. ఎస్పీ వెంటనే సిబ్బందితో వచ్చి భక్తుల కు సాయం చేశారు. అంబులెన్స్ వాహనాన్ని టికెట్ కౌంటర్ బయట పార్క్ చేసి డ్రైవర్ వెళ్లిపోయాడు. 20 నిమిషాలైనా అతను అందుబాటులోకి రాలేదు. డీఎస్పీ, అంబులెన్స్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే భక్తులు చనిపోయారు.' అని అధికారులు నివేదికలో పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడ్డ క్షతగాత్రులను టీటీ డీ ఛైర్మన్ సహా ఈవో, జేఈవో, ఇతర అధికారులు పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించేలా అక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారు. 48 మంది గాయపడగా.. 40 మందిని డిశ్చార్జి చేసినట్లు తెలుస్తోంది. మిగిలిన 8 మంది చికిత్స పొందుతున్నారు. తిరుపతిలోని 8 కేంద్రాల వద్ద స్లాటెడ్ సర్వ దర్శనం టోకెన్ల జారీకి అధికారులు ఏర్పాట్లు చేయగా.. ఈ నెల 10, 11, 12 తేదీలకు సంబంధించి మొత్తం 1.20 లక్షల టోకెన్లు జారీ చేయనున్నట్లు ప్రకటించారు. గురువారం ఉదయం 5 గంటలకు టోకెన్లు జారీ చేస్తామని తెలపగా.. బుధవారం ఉదయం నుంచే రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో క్యూలైన్లలో వేచి ఉన్నారు. బైరాగిప్టటెడలోని రామానాయుడు పాఠశాల వద్ద తాకిడి తక్కువగా ఉంటుందని భావించిన భక్తులు బుధవారం ఉదయం పదింటికే అక్కడికి చేరుకున్నా రు. రాత్రికి పరిసర ప్రాంతాలన్నీ రద్దీగా మారాయి. దీంతో పోలీసులు పక్కనే ఉన్న పద్మావతి పార్కు లోకి భక్తులను వదిలి.. రాత్రి 8:20 గంటలకు క్యూలైన్‌లోకి అనుమతించారు. ఈ క్రమంలో తోపు లాట జరగ్గా.. కొంతసేపు భక్తులను నిలిపేసి సహాయ చర్యలు చేపట్టారు. దీంతో ప్రాణనష్టం తగ్గింది. గాయపడ్డ భక్తులను అంబులెన్సులో పోలీసులు రుయా, స్విమ్స్ ఆస్పత్రులకు తరలించారు. ఈ కేంద్రం వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయకపోవడంపైనా విమర్శలు వస్తున్నాయి. భక్తులను పార్కులో ఉంచి ఒకే సారి అనుమతించడంతో ప్రాణనష్టం జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. టీటీడీ అధికారులు ఏర్పాట్లలో విఫలమయ్యారని భక్తులు ఆరోపిస్తున్నారు. మధ్యాహ్న 2 గంటలు – భక్తులతో నిండిన పార్కు అదుపు చేసేందుకు పోలీసులు అక్కడికి భారీగా చేరుకున్నారు. ఃసాయంత్రం 7 గంటలకు – పార్కు పూర్తిగా నిండిపోవడంతో ఎవరూ ఎటూ కదల్లేని పరిస్థితి నెలకొంది. ఃరాత్రి 8:20 – పార్కు నుంచి టికెట్ల జారీ కౌంటర్లోకి అనుమతించడంతో భక్తుల మధ్య తోపులాట జరిగింది. ఒక్కసారిగా తోసుకుని రావడంతో ప్రాణ నష్టం జరిగింది. ఃరాత్రి 8:40 – సంఘటన స్థలానికి చేరుకున్న అంబుల ెన్సులు.. తిరుపతి స్విమ్స్, రుయా ఆస్పత్రులకు క్షతగాత్రులను తరలించారు. ఎస్పీ సుబ్బారాయుడు సిబ్బందితో అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తిరుపతి తొక్కిసలాట ఘటనతో తీవ్ర విషాదం నెలకొంది. బుధవారం రాత్రి ఎటుచూసినా బాధితుల ఆర్తనాదాలు, బాధితులకు పోలీసులు, స్థానిక భక్తులు సీపీఆర్ చేసిన దృశ్యాలే కనిపించాయి. వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల కేంద్రాల వద్ద జరిగిన దుర్ఘటనలో ఆరుగురు మృతి చెందగా.. 48 మందికి గాయాలయ్యాయి. అయితే, ఘటనకు పోలీసుల, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కూడా కారణమని.. సరైన ఏర్పాట్లు చేయలేదని భక్తులు ఆరోపిస్తున్నారు. తిరుపతిలోని 8 కేంద్రాల వద్ద స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్ల జారీకి అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 10, 11, 12 తేదీలకు సంబంధించి మొత్తం 1.20 లక్షల టోకెన్లు జారీ చేయనున్నట్లు ప్రకటించారు. గురువారం ఉదయం 5 గంటలకు టోకెన్లు జారీ చేస్తామని తెలపగా.. బుధవారం ఉదయం నుంచే రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో క్యూలైన్లలో వేచి ఉన్నారు. బుధవారం సాయంత్రానికి భక్తుల రద్దీ మరింత పెరిగింది. జీవకోన, బైరాగిప్టటెడ, శ్రీనివాసం, అలిపిరి ప్రాంతాల్లో తొక్కిసలాట జరిగింది. తొలుత జీవకోన వద్ద ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద స్వల్ప తోపులాట జరగ్గా.. రాత్రి 7 గంటల సమయంలో భక్తులు క్యూలై న్లలోకి ప్రవేశించబోయారు. పోలీసులు అడ్డుకునేందుకు యత్నించినా ఒకరినొకరు తోసుకుంటూ లోపలికి వెళ్లే క్రమంలో తోపులాట జరిగింది. ఎస్పీ సుబ్బారాయుడు అక్కడికి వెళ్లి పరిస్థితి అదుపులోకి తెచ్చారు. ఇక్కడ పరిస్థితి అదుపులోకి వచ్చిందని భావిస్తుండగానే.. ఎక్కువ మంది భక్తులుండడంతో అధికారులు వారిని పక్కనే ఉన్న శ్రీ పద్మావతి పార్కులోకి అనుమతించారు. బుధవారం రాత్రి 8:15 గంటల సమయంలో పార్కులో ఉన్న ఓ వ్యక్తి అస్వస్థతకు గురి కావడంతో ఆయనకు వైద్యం అందించేందుకు అధికారులు గేట్లు తెరవబోయారు. అయితే, క్యూలైన్లలోకి వదిలేందుకే గేట్లు తెరుస్తున్నారని భావించిన కొందరు ఒక్కసారిగా దాన్ని బలంగా తోసుకుని ముందుకెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో చాలామంది భక్తులు కింద పడిపోయారు. ఈ క్రమంలో ఊపిరాడక పలువురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పోలీసులు క్షతగాత్రులను అంబులెన్సులో రుయా, స్విమ్స్ ఆస్పత్రులకు తరలించారు. ఆస్పత్రికి వెళ్లే సమయానికే నలుగురు మృతి చెందినట్లు వైద్యాధికారులు తెలిపారు. బైరాగిప్టటెడ వద్ద జరిగిన ఘటనలోనే ఆరుగురు చనిపోయారు. అటు, సమాచారం అందుకున్న వెంటనే టీటీడీ ఈవో శ్యామలరావు, జేఈవోలు వీరబ్రహ్మం, గౌతమి, ఎస్పీ సుబ్బారాయుడు, నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు పర్యవేక్షించారు. గతంలో బారికేడ్లను ఏర్పాటు చేసి అక్కడ పరిస్థితిని అనుసరించి భక్తులను క్యూలైన్లలోకి అను మతించే వారు. ఎన్నడూ లేని విధంగా బైరాగిప్టటెడ టోకెన్ల కేంద్రం వద్ద ఉన్న పార్కులోకి భక్తులను అను మతించారు. బుధవారం మధ్యాహ్నం నుంచి అక్కడే కూర్చుని ఉండడంతో పలువురు అస్వస్థతకు గురయ్యారు. పార్కులో ఎక్కువ మంది ఉండడం.. వారంతా ఒక్కసారిగా వెలుపలికి వచ్చేందుకు గేటును తోయడంతో కిందపడిపోయారు. ఇదే తొక్కిసలాటకు దారి తీసిందని సమాచారం.

# తొక్కిసలాట ఘటనపై మంత్రుల విచారం

- ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శలు
- మృతుల కుటుంబాలకు 25 లక్షల చొప్పున పరిహారం



తిరుపతి,ప్రజాభూమి

తిరుపతి తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైకుంఠ ఏకాదశికి ముందు ఇలాంటి ఘటన దురదృష్టకరమని మంత్రులు అన్నారు. తిరుపతి తొక్కిసలాటలో మృతిచెందిన వారికి ఏపీ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తామని మంత్రి వెల్లడించారు. తిరుపతి ఘటనలో మృతి చెందిన వారి కుటుంబసభ్యులను రుయా ఆస్పత్రి వద్ద రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, పార్థసారథి, ఆనం రామనాయణ రెడ్డి పరామర్శించారు. అనంతరం స్విమ్స్



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రులు పరామర్శించారు. ఆపై మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. బాధితులకు ప్రభుత్వం అండంగా ఉంటుందని మంత్రులు భరోసా ఇచ్చారు. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు మంత్రి అనగాని తెలిపారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. తిరుపతి ఘటనలో కుట్ర కోణం ఉందా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నామని అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అలాగే బాధ్యతారాహిత్యంగా పనిచేసిన వారిపై చర్యలు తప్పవని హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అయిన అనంతరం సొంతూర్లకు పంపుతామని, అలాగే గాయపడిన వారికి మెరుగైన చికిత్సకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. కాగా.. వైకుంఠ ఏకాదశి సందర్భంగా సాధారణ భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు ఏర్పాటు చేసిన టోకెన్ కేంద్రాల వద్ద తొక్కిసలాట తీవ్ర విషాదాన్ని నింపింది. తొక్కిసలాటలో ఊపిరాడక అనేక మంది అల్లాడిపోయారు. ఈ ఘటనలో ఆరుగురు మృత్యువాత పడగా.. చాలా మంది గాయపడ్డారు. క్షతగాత్రులు ప్రస్తుతం రుయా, స్విమ్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మరోవైపు మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అవడంతో.. వారి వారి స్వగ్రామాలకు ప్రత్యేక అంబులెన్స్‌లో పోలీసులు తరలించారు. అలాగే తొక్కిసలాటపై తిరుపతి పోలీసులకు తహసీల్దార్ ఫిర్యాదు చేశారు. బైరాగిపట్టడి రామానాయుడు స్కూల్ దగ్గర జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కోరారు.

# సీఎం చంద్రబాబు వైఫల్యం వల్లే తిరుపతిలో ఘటన : అంబటి రాంబాబు

అమరావతి,ప్రజాభూమి

చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యం వల్లే తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఘోర ప్రమాదం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఘటనలో ఆరుగురు చనిపోవడం బాధాకరమని అన్నారు. తక్షణమే విచారణ జరిపి బాధ్యులు ఏ స్థాయిలో ఉన్నా వారిపై చర్యలు తీసుకుంటేనే మరణించిన వారి ఆత్మలు శాంతిస్తాయని పేర్కొన్నారు. తిరుమల కొండపై వివాదాలు సృష్టించి, రాజకీయంగా వైసీపీని అణచివేసేందుకు టీటీడీ ఛైర్మన్, ఈవో, జేఈవో ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వీరికి భక్తులకు సేవ చేయాలనే దృక్పథం లేదని విమర్శించారు. వైకుంఠ ఏకాదరి ఏర్పాట్లపై కిందిస్తాయి సిబ్బంది సూచనలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. అధికారుల తప్పిదం, మానవ లోపంతోనే తొక్కిసలాట జరిగిందని ఆరోపించారు. ఛైర్మన్ బీఆర్ నాయుడికి దేవుడి మీద భక్తి లేదని, వైసీపీ మీద పూర్తిగా విషం చిమ్మటమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కొండ మీద రాజకీయాలు చేసి జగన్‌ను అడ్డుకునే ప్రయత్నాలే చేశారని ఆరోపించారు. కొండ మీద పాపాలు, ద్వేషాలు కొనసాగితే ఇలాంటి ప్రమాదాలే జరుగుతాయని అన్నారు. ఎస్పీ సుబ్బారాయుడు తెలుగుదేశం పార్టీ సేవలో ఉన్నారని ఆరోపించారు. సనాతన ధర్మాన్ని కాపాడే యోధుడిగా చెప్పుకుంటున్న పవన్ కల్యాణ్ ఈ ఘటనపై ఏం సమాధానం చెప్తారని అన్నారు.



# ఇంగ్లండ్ సిరీస్‌తో జట్టులోకి షమీ రీఎంట్రీ!

## వైద్య బృందం పర్యవేక్షణలో షమీ



టీమ్?ఇండియా అభిమానులకు గుడ్ న్యూస్. ఛాంపియన్స్ ట్రోఫీ కంటే ముందు జరిగే ఇంగ్లండ్?తో వన్డే సిరీస్?కు టీమ్?ఇండియా పేసర్ మహ్మద్ షమీ అందుబాటులో ఉంటాడని తెలుస్తోంది. 2023 నవంబరులో జరిగిన ప్రపంచకప్ ఫైనల్ తర్వాత జట్టుకు దూరంగా షమీ ఇంగ్లండ్?తో సిరీస్?తో రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా, ఫిబ్రవరి 6 నుంచి భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. కుడి మడమకు శస్త్రచికిత్స చేయించుకున్న షమీని నేషనల్ క్రికెట్ అకాడమీ వైద్య బృందం నిశితంగా పరిశీలిస్తోందని సమాచారం. మడమ గాయం నయమైనా, మోకాలిలో స్వల్ప వాపు ఉండటం వల్లే బోర్డర్-గావస్కర్ ట్రోఫీకి అతడ్ని ఎంపిక చేయలేదట. షమీ పూర్తిగా గాయం నుంచి కోలుకుంటే ఇంగ్లండ్?తో జరిగే వన్డే సిరీస్, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఎంపిక చేసే జట్టులో అతడికి చోటు దక్కనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్?సీఏ) వైద్య బృందం నిశిత పరిశీలనలో షమీ ఉన్నాడు. షమీతో నిత్యం ఒక ఎన్?సీఏ ఫిజియో లేదా ట్రైనర్ ఉంటున్నారట. రాజ్?కోట్?లో జరిగిన సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో ఆడినప్పుడు కూడా షమీతో ఫిజియో వెళ్లారట. ఇంగ్లండ్ తో జరిగే వన్డేలు, టీ20 సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి జట్టును ఎంపిక చేయడానికి జనవరి 12న బీసీసీఐ సెలక్షన్ కమిటీ సమావేశం కానుంది. జనవరి 22- ఫిబ్రవరి 2 వరకు ఇంగ్లాండ్?తో భారత్ 5 టీ20లు ఆడనుంది. ఆ తర్వాత 3 వన్డేలు ఆడనుంది. టీమ్?ఇండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ దాదాపు 417 రోజులుగా అంతర్జాతీయ క్రికెట్?కు దూరంగా ఉన్నాడు. చివరిగా వన్డే వరల్డ్?కప్ 2023లో ఆడాడు. మెగా టోర్నీలో చీలమండ గాయమవ్వడం వల్ల లండన్ వెళ్లి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆ తర్వాత కోలుకొని ఫిట్ నెస్ సాధించి దేశవాళీ క్రికెట్ ఆడటం మొదలుపెట్టాడు. నిజానికి బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి షమీని ఎంపిక చేయాలని సెలక్టర్లు భావించారు. కానీ, మోకాలిలో వాపు రావడం వల్ల పక్కన పెట్టాల్సి వచ్చింది. ఆ తర్వాత క్రమంగా కోలుకోవడం వల్ల త్వరలో జరగబోయే ఇంగ్లండ్? సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి షమీని సెలక్టర్లు పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

# బెంగాల్ జట్టు ఆటగాళ్లకు గుడ్ న్యూస్

## - భారీ నజరాను ప్రకటించిన బెంగాల్ ప్రభుత్వం



రీసెంట్ గా జరిగిన ఓ ప్రతిష్టాత్మక ట్రోఫీలో ఆ జట్టు రికార్డ్ స్థాయిలో 33వ సారి విజయాన్ని అందుకుంది. దీంతో ప్రభుత్వం ఆ జట్టులోని 22 మంది ఆటగాళ్లకు భారీ నజరానాతో పాటు పోలీస్ ఉద్యోగాలను ప్రకటించింది. సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్ ను ముద్దాడిన బెంగాల్ జట్టు ఆటగాళ్లకు ఆ రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వారికి భారీ నజరాను ప్రకటించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలను అందించనున్నట్లు తెలిపింది. ఈ నేషనల్ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ టోర్నీలో బెంగాల్ జట్టు రికార్డు స్థాయిలో 33వసారి ట్రోఫీని గెలుచుకుంది. ఈ సందర్భంగా గెలిచిన జట్టులోని ఆటగాళ్లకు పోలీస్ విభాగంలో ఉద్యోగాలను ఇస్తున్నట్లు అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. ప్లేయర్స్ ను అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ)లుగా నియమించనున్నట్లు తెలిపింది. సంతోష్ ట్రోఫీ విజేతలకు తాజా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బెంగాల్ క్రీడా శాఖ మంత్రి అరూప్ బిశ్వాస్ ఈ విషయాన్ని అధికారికంగా తెలిపారు. జట్టులోని మొత్తం 22 మంది ఆటగాళ్లకు ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ నియామకాలకు సంబంధించిన ప్రక్రియ కూడా పూర్తైందని చెప్పుకొచ్చారు. ఇంకా జట్టులోని సభ్యులందరికీ రూ.50 లక్షల నజరానా కూడా ప్రకటించారు. కాగా, ఇటీవలే హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం వేదికగా సంతోష్ ట్రోఫీ ఫైనల్ జరిగింది. ఈ తుది పోరులో 1-0 తేడాతో కేరళను ఓడించి బెంగాల్ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ రికార్డు స్థాయిలో 33వ సారి ప్రతిష్టాత్మక సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నీలో విజేతగా నిలిచింది. వాస్తవానికి ఈ తుదిపోరులో మ్యాచ్ అదనపు సమయానికి వెళ్తుందేమో అని అంతా అనుకున్నారు. కానీ ఇంజూరీ సమయంలో రాబి (94వ) బంతిని నెట్‌లోకి కొట్టి బెంగాల్ కు విజయాన్ని ఖాయం చేశాడు. ఆదిత్య హెడర్‌తో బంతిని రాబి సమీపానికి పంపాడు. దీంతో అతడు వెంటనే గోల్ చేసేశాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీకి దూరం కానున్న ఆసీస్ కీలక ప్లేయర్



టీమిండియాపై బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో విజయం సాధించిన ఆస్ట్రేలియా జట్టుకు బ్యాడ్ న్యూస్ అందింది. జట్టులోని కీలక ప్లేయర్.. త్వరలోనే ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీకి దూరం కానున్నట్లు తెలిసింది. అతడెవరంటే? ఇటీవలే ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో విజయం సాధించి ప్రస్తుతం ఫుల్ జోష్ మీదుంది ఆస్ట్రేలియా జట్టు. అయితే ఇప్పుడా జట్టుకు ఓ షాక్ తగిలింది! ఆ జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉంటాడా లేదా అనేది అనుమానంగా మారింది. తాజాగా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డ్.. లంకతో జరగబోయే రెండు టెస్ట్ మ్యాచుల సిరీస్ కోసం జట్టును ప్రకటించింది. ఇందులో కమిన్స్ పేరు లేదు. వ్యక్తిగత కారణాలతో అతడు అందుబాటులో ఉండట్లేదని తెలిపింది. ఎందుకంటే లంకతో సిరీస్ జరిగే సమయానికి కమ్మిన్స్ భార్యకు రెండో డెలివరీ అయ్యే అవకాశం ఉంది. దీంతో పాటే కమ్మిన్స్ కు ప్రస్తుతం చీలిమండ గాయమైంది. ఈ విషయాన్ని ఆస్ట్రేలియా చీఫ్ సెలక్టర్ జార్జ్ బెలీ చెప్పాడు. కమిన్స్ కు త్వరలోనే గాయం తీవ్రత తెలుసుకోవడానికి స్కానింగ్ చేస్తారని చెప్పుకొచ్చాడు. దీంతో, ప్యాట్ కమిన్స్ ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉంటాడా లేదా అనేది ప్రస్తుతం అనుమానంగా మారింది. ఎందుకంటే గాయం తీవ్రత ఎక్కువ ఉంటే అతడు ఈ మెగా టోర్నీకి దూరమయ్యే అవకాశం ఉందని ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. "కమిన్స్ కు స్వల్ప స్థాయిలో చీలమండ గాయమైంది. నాకు తెలిసి వచ్చే వారం అతడు స్కానింగ్ కు వెళ్తాడు. రిపోర్ట్ లో అతడి గాయం తీవ్రతపై ఓ స్పష్టత వస్తుంది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీలో అతడు పాల్గొంటాడా లేదా అనేది ప్రస్తుతం కచ్చితంగా చెప్పలేం. స్కానింగ్ రిపోర్ట్ వచ్చే వరకు ఎదురు చూడాల్సిందే." అని అన్నాడు. కాగా, ఆస్ట్రేలియా జట్టు ఛాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్ బీలో ఉంది. ఈ కేటగిరీలో అఫ్గానిస్థాన్, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్లు ఉన్నాయి. ఈ మెగా టోర్నీలో ఆస్ట్రేలియా తన తొలి మ్యాచ్ ను ఫిబ్రవరి 22న లాహోర్ లోని గడాఫీ స్టేడియంలో ఇంగ్లాండ్ తో తలపడనుంది.

## మీడియాలో వస్తోన్న వార్తలతో

# మానసిక వేదనకు గురౌతున్నా



టీమిండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ధనశ్రీ వర్మ విడాకులు తీసుకోబోతున్నారంటూ గత కొంత కాలంగా ప్రచారం సాగుతోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా ధనశ్రీ పెట్టిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇంతకీ ఆమె ఏం చెప్పిందంటే చాహల్ - ధనశ్రీవర్మ 2020లో వివాహబంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. అయితే గత కొన్ని రోజులుగా చాహల్, ధనశ్రీ దంపతులు విడిపోతున్నారంటూ మీడియాలో వార్తలు జోరుగా ప్రచారం అవుతున్నాయి. ఎందుకంటే వీరిద్దరూ ఒకరి నొకరు ఇన్‌స్టాగ్రామ్‌లో అన్ ఫాలో చేసుకోవడంతో పాటు చాహల్ తన ఖాతా నుంచి భార్య ఫొటోలను తొలగించడంతో ఈ ఊహగానాలు మరింత ఎక్కువయ్యాయి. వాస్తవానికి చాహల్ జంట సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. కానీ ఆ తర్వాత ఈ జంట పెట్టిన పోస్టులు అభిమానులను గందర గోళానికి గురి చేశాయి. దీంతో వీరిద్దరు విడాకులు తీసుకోబోతున్నారంటూ వార్తలు గట్టిగా వచ్చాయి. ఈ క్రమంలోనే దీనిపై స్పందించిన చాహల్, తాము విడిపోవడం లేదని స్పష్టత ఇచ్చాడు. కానీ మళ్లీ వీరిద్దరి మధ్య ఏమైందో స్పష్టంగా తెలీదు కానీ, ఈ జంట చేసిన కొన్ని చర్యల వల్ల వీరి విడుపోతున్నారనే ప్రచారం మరోసారి మొదలైంది. ఈ క్రమంలోనే తాజాగా ధనశ్రీ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. కొన్ని రోజులుగా మీడియాలో వస్తోన్న వార్తల వల్ల తాను మానసిక వేదనకు గురౌతున్నట్లు ఆవేదన వ్యక్తం చేసింది. "గత కొద్ది రోజులుగా నేను, నా ఫ్యామిలీ కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. నిజా నిజాలు తెలుసుకోకుండానే అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. నాపై ద్వేషం కలిగేలా సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తున్నారు. నిజంగా ఈ విషయం నన్ చాలా బాధిస్తోంది. ఈ స్థాయికి రావడానికి నేను ఎన్నో ఏళ్లుగా శ్రమిస్తున్నాను. నేను మౌనంగా ఉన్నానంటే దానర్థం బలహీనంగా ఉన్నట్లు కాదు. సోషల్ మీడియాలో నెగటివిటీ ఉన్నప్పటికీ ఇతరులపై కరుణ చూపాలంటే ధైర్యం ఎంతో అవసరం. నేను వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని విలువలతో ముందుకు సాగుతున్నాను. ఎప్పటికైనా నిజమే విజయం సాధిస్తుంది. దాన్ని సమర్థించుకోవాల్సిన అవసరం లేదు" అని ధనశ్రీ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టింది.

# అన్ని ఫార్మాట్లలో బుమ్రానే బెస్ట్



బోర్డర్- గావస్కర్ ట్రోఫీని భారత్ చేజార్చుకున్నప్పటికీ, టీమ్?ఇండియా పేసర్ జస్ప్రీత్? బుమ్రా అద్భుత సూపర్ పెర్ఫామెన్స్?తో ఆకట్టుకున్నాడు. ఈ సిరీస్?లో మొత్తం 32 వికెట్లు తీసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచిన అతడిపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో ఆసీస్ మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ కూడా బుమ్రాపై ప్రశంసలు కురిపించాడు. అన్ని ఫార్మాట్లలో అత్యుత్తమ బౌలర్ బుమ్రా అని కొనియాడాడు. బోర్డర్- గావస్కర్ ట్రోఫీ ముగిసిన తర్వాత బుమ్రా పెర్ఫామెన్స్ గురించి తాను ఆలోచించానని క్లార్క్ తెలిపాడు. అన్ని ఫార్మాట్లలో బుమ్రానే అత్యుత్తమ బౌలర్ అని అభిప్రాయపడ్డాడు. "చాలా మంది గొప్ప ఫాస్ట్ బౌలర్లు నాకు తెలుసు. గ్లెన్ మెక్‌గ్రాత్, ఆంబ్రోస్ లాంటి వారు ఉన్నా, వారు టీ20 ఫార్మాట్లో ఆడలేదు. అందుకే నేను బుమ్రా పేరు చెబుతున్నాను. ఎలాంటి పరిస్థితుల్లోనైనా, ఎలాంటి ఫార్మాటైనా బుమ్రా అదరగొడతాడు. అదే అతడిని గొప్ప బౌలర్‌గా మార్చింది. బుమ్రా జట్టులో ఉంటే సిడ్నీ టెస్టు భారత్ గెలుస్తుందని నేను అనుకున్నాను. టీమ్‌ఇండియాలోని ఇతర బౌలర్ల కంటే బుమ్రా చాలా మెరుగ్గా ఉన్నాడు." అని క్లార్క్ బుమ్రా ప్రశంసలతో ముంచెత్తాడు. బుమ్రాపై ఆసీస్ మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ సైతం ప్రశంసలు కురిపించాడు. బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగిన సిడ్నీ టెస్టులో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ లో గాయం కారణంగా బుమ్రా మైదానంలోకి దిగలేదు. ఒకవేళ అతడు బౌలింగ్ చేసి ఉంటే పరిస్థితి ఇంకోలా ఉండేదని ఫించ్ అభిప్రాయపడ్డాడు. 'సిడ్నీ టెస్టు చివరి ఇన్నింగ్స్ లో బుమ్రా బౌలింగ్ చేసి ఉంటే ఆస్ట్రేలియా పరిస్థితి ఎలా ఉండేది? ఆసీస్ గెలిచింది కానీ, పరిస్థితి అనుకున్నదానికంటే క్లిష్టంగా మారేది" అని ఫించ్ పేర్కొన్నాడు.బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భారత పేసర్ 5 టెస్టుల్లో 32 వికెట్లు తీశాడు. దీంతో అతడిని 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది. అలాగే రెండు టెస్టులకు టీమ్?కు సారథ్యం వహించిన బుమ్రా ఒక గెలుపును జట్టుకు అందించాడు. ఈ క్రమంలో బుమ్రా బౌలింగ్?తో పాటు కెప్టెన్సీపై కూడా పలువురు ప్రశంసలు కురిపించారు. కాగా, బోర్డర్- గావస్కర్ ట్రోఫీని 1-3 తేడాతో భారత్ చేజార్చుకుంది.

# శ్రద్ధాకపూర్ న్యూ హెయిల్ స్టైయిల్



తెలుగులో సూపర్ క్రేజ్‌తోపాటు మంచి ఫ్యాన్ బేస్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ నటి శ్రద్ధాకపూర్. ప్రభాస్‌తో కలిసి నటించిన సాహో చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. శ్రద్ధాకపూర్ ఓ వైపు గ్లామరస్ రోల్స్ చేస్తూనే మరోవైపు నటనకు ఆస్కారమున్న పాత్రల్లో నటిస్తూ టాక్ ఆఫ్‌ది టౌన్ గా నిలుస్తుంటుంది. గతేడాది స్త్రీ 2 సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఈ భామ నెట్టింట ఎంత చురుకుగా ఉంటుందో తెలిసిందే. తాజాగా శ్రద్ధాకపూర్ న్యూహెయిర్ కట్ చేయించుకుంది. సెలూన్‌లో హెయిర్ స్టైల్ సెట్ చేయించు కున్న తర్వాత సెల్ఫీ దిగింది.శ్రద్ధా కపూర్ కొత్త సంవత్సరం.. కొత్త జుట్టు.. అంటూ న్యూ హెయిర్ స్టైల్‌కు క్యాప్షన్ ఇచ్చింది. ఇప్పు డీ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతు న్నాయి. ఇంత కీ శ్రద్ధా కపూర్ ఇలా కొత్త హెయిర్ స్టైల్ చేయించుకోవడం వెనుక సీక్రెట్ ఏమైనా ఉందా..? అంటూ తెగ చర్చించుకుంటు న్నారు మూవీ లవర్స్. స్త్రీ 2 తర్వాత శ్రద్ధా కపూర్ నుంచి కొత్త సిని మా ప్రకటన రావాల్సి ఉంది.

# సోషల్ మీడియాలో వేధింపులు

## - పోలీసులను ఆశ్రయించిన మరో నటి



సోషల్ మీడియా ద్వారా వేధింపులు పెరిగిపోతున్నాయి. సామాన్యులతోపాటు పలువురు సెలబ్రిటీలు కూడా లైంగిక వేధింపులకు గురవుతున్నారు. మొన్నటికి మొన్న మలయాళీ బ్యూటీ హనీరోజ్.. సోషల్ మీడియా ద్వారా తనను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో నటికి కూడా అదే పరిస్థితి ఎదురైంది. కథానాయిక నిధి అగర్వాల్ సోషల్ మీడియాలో వేధింపులు ఎదుర్కొంది. ఈ విషయంపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సోషల్ మీడియా ద్వారా తనను ఇబ్బందికి గురిచేస్తూ, వేధిస్తున్నాడంటూ ఫిర్యాదులో పేర్కొంది. అంతేకాదు తనను చంపేస్తానంటూ బెదిరింపు కామెంట్స్ పెడుతున్నట్లు తెలిపింది. నిందితుడిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరింది. నటి ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు విచారణ చేపట్టారు. కాగా, నిధి అగర్వాల్ ప్రస్తుతం రెండు భారీ ప్రాజెక్ట్స్ చేస్తోంది. ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పాన్ ఇండియా చిత్రాల్లో మెరిసేందుకు సిద్ధమైంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో 'హరిహర వీరమల్లు', పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'రాజా సాబ్'లో నటిస్తోంది. ఈ రెండు పాన్‌ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. ఇక ఈ రెండు చిత్రాలతోపాటు తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తోంది ఈ ఇస్మార్ట్ భామ.

## సెట్‌లో బాలకృష్ణను హత్తుకొని ఏడ్చిన చిన్నారి

నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109గా బాబీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమో షన్స్‌లో బిజీగా ఉంది టీం. కాగా ఈ సినిమా చివరి రోజు షూటింగ్‌లో భావోద్వేగపూరిత సన్నివేశం చోటు చేసుకుంది. డాకు మహారాజ్‌లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించిన వేద అగర్వాల్ తన నానాజీ (బాలకృష్ణ)కు వీడ్కోలు పలికే సమయం రావడంతో ఎమోషనల్ అయింది. కన్నీళ్లు పెట్టుకుంటున్న వేదను దగ్గరకు తీసుకొని ఓదార్చాడు బాలకృష్ణ. సెట్స్‌లో నటీనటుల మధ్య ఎలాంటి అనుబంధం ఉంటుందో కండ్లకు కట్టినట్టు చూపించే ఈ సీన్‌ను చూసి అక్కడున్న వాళ్లంతా భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవు తోంది. ఈ చిత్రంలో ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తు న్నారు. శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాంది నీ చౌదరి ఇత ర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



# ఆశక్తి రేకిస్తున్న అనూ ఇమ్మాన్యుయేల్ లుక్



మజ్ను సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలుకరించింది అనూ ఇమ్మాన్యుయేల్. తెలుగులో గోపీచంద్, అల్లు అర్జున్, పవన్ కల్యాణ్, రవితేజ లాంటి స్టార్ హీరోలతో సినిమాలు చేసిన ఈ యూనెటెడ్ స్టేట్స్ భామ పాపులర్ సినిమాటోగ్రఫర్ ఆండ్రీవ్ బాబు దర్శకత్వంలో సినిమాను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ చిత్రానికి బూమరాంగ్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. చీకట్లో ఉన్న ఓ ఇంటి ముందు డెడ్‌బాడీలు కనిపిస్తుండగా.. ఓ వ్యక్తి వాటి మధ్యలో నుంచి కుక్కను పట్టుకుని వస్తుండటం చూడొచ్చు. మరోవైపు అనూ ఇమ్మాన్యుయేల్ షాకింగ్‌లో ఉన్నట్టు కనిపిస్తుంది. మొత్తానికి ఈ సారి ఏదో సస్పెన్స్ స్టోరీతో పక్కా హిట్ కొట్టేందుకు రెడీ అవుతుందని అర్థమవుతోంది. ఈ చిత్రంతో ఆండ్రీవ్ బాబు దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఆండ్రీవ్ బాబు ఈ చిత్రానికి కెమెరామెన్‌గా కూడా పనిచేస్తుండటం విశేషం. యూనిక్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ మూవీలో శివ కందుకూరి లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెన్నెల కిశోర్, వైవా హర్ష ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని బిగ్ మూవీ మేకర్స్ లిమిటెడ్, మై3 ఆర్ట్స్ బ్యానర్లపై లండన్ గణేశ్, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ఊట్ల నిర్మిస్తున్నారు. సితార ఫిలిమ్స్ లిమిటెడ్ లైన్ ప్రొడక్షన్ పనులు చూసుకోనుంది.రెండు స్టోరీ లైన్స్ ఆధారంగా కర్మ థీమ్‌తో సమాంతరంగా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే తెలియజేశారు. లండన్‌లోని అందమైన లొకేషన్లలో కొనసాగుతోంది. ఆండ్రీవ్ బాబు రామ్ నటించిన కందిరీగ, ఎందుకంటే ప్రేమంటే, సాయి దుర్గ తేజ్ నటించిన తేజ్ ఐ లవ్ యూ చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేశాడు. గతేడాది రవితేజతో కలిసి నటించిన రావణాసుర, కార్తీతో నటించిన జపాన్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. దీంతో తన ఆశలన్నీ ఈ సినిమాపైనే పెట్టుకుంది అనూ ఇమ్మాన్యుయేల్.

# బీటౌన్ హీరో శ్రీలీల డేటింగ్





శ్రీలీల ఈ పేరు తెలియని వారు ఉండరు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టి తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. కొన్ని నెలల క్రితం వరకు వరుస ఫ్లాప్స్ చూసి.. ఇక శ్రీలీల పని అయిపోయింది అనుకున్నారు అంతా. కానీ, ఇటీవలే రిలీజైన 'పుష్ప 2'లో ఆమె చేసిన 'కిస్సిక్' సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా విపరీతమైన క్రేజ్‌ని సొంతం చేసుకుంది. ఈ సాంగ్ తర్వాత ఆమెను అంతా శ్రీలీలకు బదులు 'కిస్సిక్ లీల' అని పిలుస్తున్నారు. ఇదిలా ఉంటే.. శ్రీలీలకు సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం నెట్టింట షేక్ చేసేస్తోంది. ఆమె ఓ బాలీవుడ్ హీరోతో డేటింగ్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది శ్రీలీల తాజాగా ముంబైలో దర్శనమిచ్చింది. అక్కడ ఓ రెస్టారెంట్‌లో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీ ఖాన్‌తో కలిసి కనిపించింది. వీరిద్దరూ రెస్టారెంట్ నుంచి బయటకు వచ్చిన అనంతరం మీడియాకి ఫోజులు ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు వీరిద్దరూ కలుసుకోవడంపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వీరు ఇప్పుడు ఎందుకు కలుసుకున్నారు..? ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారా..? అంటూ చర్చించుకుంటున్నారు. అయితే, మూవీ విషయమై ఆమె ముంబైకి వెళ్లినట్లు సినీ వర్గాలు పేర్కొంటున్నారు. అక్కడ అనుకోకుండా ఇబ్రహీంని కలుసుకుందని చెబుతున్నారు. అంతకు మించి వారిద్దరి మధ్యా ఎలాంటి రిలేషన్‌షిప్ లేదని అంటున్నారు. అదే సమయంలో ఇబ్రహీం ఖాన్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇబ్రహీం సినిమాలో శ్రీలీలను నటిగా ఎంపిక చేసినట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్ గురించి చర్చల్లో భాగంగానే ఇద్దరూ కలిసినట్లు టాక్ వినిపిస్తోంది. మరోవైపు శ్రీలీల ప్రస్తుతం నితిన్‌తో కలిసి రాబిన్ హుడ్, పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాల్లో నటిస్తోంది. వీటితోపాటు ప్రాజెక్ట్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.